


# ప్రజాస్ఫూర్తి
PRAJASPOORTHI TELUGU DAILY
తెలుగు దినపత్రిక
PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 30-04-2026 | సంపుటి - 27 | సంచిక -338 | రూ : 4 | పేజీలు: 8


# 150 మీటర్ల ఎత్తులో తుమ్మిడి హట్టి

- మహారాష్ట్రను ఒప్పించే బాధ్యత కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిదే
- సమన్వయం బాధ్యత ఉత్తమ్‌కు అప్పగింత
- ఆదిలాబాద్‌తో పాటు రాష్ట్రంలోని మెట్ట ప్రాంతాలకు
- సాగు, తాగు నీరు : ముఖ్యమంత్రి ఎనుముల 2లో



## హైదరాబాద్.. మెట్రో ప్రభుత్వపరం



- ఎల్అండ్‌టీతో పూర్తయిన ఒప్పందం 2లో
- రూ.1,461.47 కోట్లతో వందశాతం షేర్ల బదిలీ

## 'గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ హబ్'గా హైదరాబాద్

- జీసీసీలను జీవీసీలుగా మార్చేలా 'కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్'
- 'హైనెకెన్ బిజినెస్ సర్వీసెస్ ఇండియా' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్: హైదరాబాద్‌ను 'గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ హబ్'గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. 'గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ)'ను కేవలం 'బ్యాక్ ఆఫీస్' ఆపరేషన్లకే పరిమితం కాకుండా.. 'స్ట్రాటజిక్ ఇన్నోవేషన్స్, హై వాల్యూ ప్రొడక్టివిటీ'కి కేంద్రాలైన 'గ్లోబల్ వ్యాల్యూ సెంటర్లు (జీవీసీ)'గా మార్చేలా కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్రూయింగ్ కంపెనీ తరువాయి 2లో



## పెంటగాన్‌లో ముసలం...

- ట్రంప్‌ను తప్పుదోవ పట్టిస్తోందా..?
- యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ ఆందోళన

వాషింగ్టన్: ఇరాన్‌తో యుద్ధం మొదలైన రోజే అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదానికి ఆ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ హతమైన విషయం విదితమే. దాంతో అక్కడ పాలనా వ్యవస్థ కూలిపోయి, తమ అనుకూల ప్రభుత్వం ఏర్పడుతుందని అమెరికా భావించింది. కానీ అలా జరగగా పోగా సీన్ రివర్స్ అయ్యింది. తమ మిలిటరీ తరువాయి 2లో

## పశ్చిమబెంగాల్‌లో పోటెత్తిన ఓటర్లు

- రెండో విడతలో 91 శాతానికిపైగా పోలింగ్
- పలుచోట్ల చెదురుమదురు ఘటనలు
- మొరాయించిన ఈవీఎంలు మే 4న తుది ఫలితాలు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో ఓటేసేందుకు ఓటర్లు పోటెత్తారు. దీంతో రెండో విడతలో 91 శాతానికిపైగా పోలింగ్ నమోదైంది. కొన్ని చోట్ల చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం గా ముగిసింది. మరికొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించాయి. పశ్చిమబెంగాల్‌లో 294 స్థానాలు ఉండగా మొదటి విడతలో 152 నియోజకవర్గాలకు ఏప్రిల్ 23న పోలింగ్ జరిగింది. ఇందులో 93 శాతం ఓటింగ్ నమోదైంది. తరువాయి 2లో






## అతిగా ప్రవర్తిస్తే.. ప్రజలు హర్షించరు


- ఫ్లెక్సీలు, ఫొటోల దగ్గర గొడవలొద్దు
- నేతలు, కార్యకర్తలకు చంద్రబాబు సూచన
- లోకేశ్ సమర్థతను గుర్తించే వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు
- తెదేపా కొత్త కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పార్టీ అధినేత 2లో

## కాంగ్రెస్ కబంధహస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి

- రైతుబంధు ఏమోగానీ... రాహుల్‌బంధు అమలు
- మన అనైక్యత వల్లే ఆమన్‌గల్ మున్సిపాల్టీని కోల్పోయాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కాంగ్రెస్, బీజేపీ నుంచి పలువురు గులాబీ పార్టీలో చేరిక 2లో



## దేశ జనాభా 142.58 కోట్లు



2లో

- 2036 నాటికి మరో 10 కోట్లు పెరుగుదల
- అరుణాచల్‌లో బాలికలు అత్యధికం
- చివరి నుంచి మూడో స్థానంలో తెలంగాణ.. ఏపీది 17
- గణాంకాల మంత్రిత్వ శాఖ తాజా అంచనా

# 150 మీటర్ల ఎత్తులో తుమ్మిడి హట్టి

హైదరాబాద్ : తుమ్మిడిహట్టి వద్ద 150 మీటర్ల ఎత్తులో బ్యారేజ్ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన కార్యాచరణ వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎంసీహెచ్ఆర్డీలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి నీటి పారుదల శాఖపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గతంలో జరిగిన చర్చల ప్రకారం 148 మీటర్ల ఎత్తు నిర్మించేందుకు మహారాష్ట్ర అంగీకరించిందనీ, 152 మీటర్ల ఎత్తు నిర్మిస్తే మహారాష్ట్ర పరిధిలో ముంపు ప్రభావం ఉంటుందనీ, మధ్యేమార్గంగా 150 మీటర్ల ఎత్తు నిర్మిస్తే తక్కువ ఖర్చుతో నీటిని తీసుకునే వీలుందని ఈ సందర్భంగా ఇంజినీరింగ్ నిపుణులు సీఎంకు తెలిపారు. బ్యారేజ్ నిర్మాణంతో ఆదిలాబాద్‌తో పాటు తెలంగాణలోని మెట్ట ప్రాంతాల రైతులకు సాగు, తాగు నీరందుతుందన్నారు. అలాగే తక్కువ ఖర్చుతో గ్రావిటీపై శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్‌కు నీటిని తరలించే వీలుంటుందని సీఎం చెప్పారు. ప్రాజెక్ట్ ప్రాధాన్యత దృష్ట్యా మహారాష్ట్రతో వెంటనే సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో పెద్దగా ముంపు ప్రభావం ఉండదనీ, ఎక్కడైనా ముంపు వాటిల్లితే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం అన్నారు. మహారాష్ట్రలో బీజేపీ అధికారంలో ఉన్నందున ఆ ప్రభుత్వాన్ని ఒప్పించి తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలని కోరుతూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వెంటనే లేఖ రాయాలని సూచించారు. గురువారం కేంద్ర మంత్రి సమయం తీసుకుని నేరుగా కలిసి చర్చించే బాధ్యతను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి అప్పగించారు, తుమ్మిడిహెట్టి బ్యారేజ్ అవసరం దృష్ట్యా మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కిషన్‌రెడ్డికి తెలంగాణ రైతుల పక్షాన విజ్ఞప్తి చేయాలన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా చేపడుతున్న జియో టెస్టింగ్ పనులను వర్షాకాలంలోపు వేగంగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా అధికారులను సీఎం ఆదేశించారు.

**నిర్మాణంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

తుమ్మిడిహట్టి బ్యారేజ్ ఎంత ఎత్తున నిర్మించాలి.. ఎంత ఎత్తు నిర్మిస్తే ఎంత నీటిని వినియోగించుకునే వీలుంటుందని ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ మీద ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం దాదాపు రూ.11 వేల కోట్లు ఖర్చు చేసిందనీ, కొన్ని చోట్ల కాల్వల నిర్మాణం కూడా జరిగిందని అన్నారు. 71.5 కిలోమీటర్ల కెనాల్ పనులు జరిగాయని అధికారులు తెలిపారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే కనీసం 100 టీఎంసీల నీటిని వినియోగించుకునే వీలుంటుందనీ, తెలంగాణ ప్రయోజనాలు నెరవేరుతాయని తెలిపారు. ఇప్పటికే చేపట్టిన నిర్మాణాలన్నింటినీ సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎంఓ కార్యదర్శి మాణిక్‌రాజ్, ఈఎన్సీ శ్రీధర్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పశ్చిమబెంగాల్‌లో పోటెత్తిన ఓటర్లు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో ఓటేసేందుకు ఓటర్లు పోటెత్తారు. దీంతో రెండో విడతలో 91 శాతానికిపైగా పోలింగ్ నమోదైంది. కొన్ని చోట్ల చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం గా ముగిసింది. మరికొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించాయి. పశ్చిమబెంగాల్‌లో 294 స్థానాలు ఉండగా మొదటి విడతలో 152 నియోజకవర్గాలకు ఏప్రిల్ 23న పోలింగ్ జరిగింది. ఇందులో 93 శాతం ఓటింగ్ నమోదైంది. బుధవారం రెండోవిడతలో 142 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఈ విడతలో 1,448మంది అభ్యర్థులు బరిలో నిల్చోగా 3.21 కోట్ల మంది ఓటర్లు వారి భవితవ్యాన్ని నిక్షిప్తం చేశారు. ఇందుకోసం 41వేలకుపైగా పోలింగ్ కేంద్రాలను ఈసీ ఏర్పాటు చేసింది.

**బారులు తీరిన ఓటర్లు**

పోలింగ్ నేపథ్యంలో ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. భవానీపుర్ నియోజకవర్గంలో సీఎం మమతా బెనర్జీ తన ఓటు హక్కును వినియోగించున్నారు. టీఎంసీ ఎంపీలు మహువా మెయిత్రా, అభిషేక్ బెనర్జీ, బీజేపీ నేత, నటుడు మిథున్ చక్రవర్తి, మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ సహా పలువురు ప్రముఖులు ఓటేశారు. రెండోవిడతలో పోటీ పడుతున్న కీలక అభ్యర్థుల్లో సీఎం మమతాబెనర్జీ, ప్రతిపక్ష నేత సువేందు అధికారి ఉన్నారు. భవానీపూర్ నియోజకవర్గంలో మమతపై సువేందు అధికారిని బీజేపీ పోటీకి నిలిపింది. భాత్ పాడా, రాణాఘాట్, కోల్‌కతా ఉత్తర్, కోల్‌కతా దక్షిణ్, రాశ్ బెహారీ, జాధవ్ పుర్, బాలీగంజ్‌లు రెండో దశలో కీలకంగా ఉన్నాయి.

*** పలుచోట్ల చెదురుమదురు ఘటనలు..ఆస్తులు ధ్వంసం**

పోలింగ్ సందర్భంగా పలు చోట్ల చెదురుమదురు ఘటనలు చోటుచేసుకున్నాయి. హింస, ఆస్తుల ధ్వంసం వంటివి జరిగాయి. చాప్ర, శాంతిపూర్, నిమ్తలా, భాంగర్ తదితర ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు జరిగినట్టు పోలీసులు ధ్రువీకరించారు. చాప్రాలో బూత్ నంబర్ 53లో బీజేపీ ఏజెంట్ మోషారెఫ్ మీర్‌పై దాడి జరిగింది. అతడిని సమీప ఆస్పత్రికి తరలించారు. అధికార టీఎంసీకి చెందిన దుండగులు తమ పోలింగ్ ఏజెంట్‌పై దాడి చేసినట్టు బీజేపీ నేతలు ఆరోపించారు. మరోపక్క ఈ ఆరోపణలను టీఎంసీ ఖండించింది.

# కాంగ్రెస్ కబంధహస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి

హైదరాబాద్ : కాంగ్రెస్ కబంధహస్తాల నుంచి తెలంగాణను కాపాడుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తిడితే సీఎం రేవంత్‌రెడ్డికి పైశాచికానందమా అని ప్రశ్నించారు. ప్రజల బాధలను చూసి ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఆయనకు శాడిస్టిక్ ప్లెజర్ (పైశాచిక ఆనందం) వస్తుందన్న రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల బాధల పట్ల పైశాచిక ఆనందం పొందుతున్నానని బాహాటంగా చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డిని ఏమనాలని ప్రశ్నించారు. రెండున్నరేండ్ల కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో మోసపోయిన ప్రజలు, ప్రభుత్వ అరాచకాల వల్ల అన్యాయానికి గురవుతున్న వర్గాలు ప్రభుత్వాన్ని నిందిస్తుంటే రేవంత్‌రెడ్డి సంబురపడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో 140మంది గురుకుల విద్యార్థులు చనిపోయినా సీఎం ఏం పట్టనట్టు ఉన్నారని తెలిపారు. కనీసం కోతలు లేకుండా కరెంట్ ఇవ్వలేక పోతున్నందుకు, రైతుల ఖాతాల్లో రైతుబంధు వేయలేకపోతున్నందుకు సిగ్గనిపిస్తుందా? లేదా? అని ప్రశ్నించారు. ధాన్యం రోడ్ల మీద తడిసి రైతులు ఏడుస్తుంటే కనీసం బాధ కూడా అనిపిస్తుందా? లేదా? అని అడిగారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వకుండా వారి భవిష్యత్తును రేవంత్‌రెడ్డి గందరగోళంలోకి నెడుతున్నారని విమర్శించారు. విద్యార్థులు కాలేజీ చదువులకు దూరమయ్యే పరిస్థితి కాంగ్రెస్ పాలనలో నెలకొన్నదని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన మంచి పథకమని, బీఆర్ఎస్ కొనసాగించిందని గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోతే కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా, విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు హైకోర్టుకు వెళ్తే ప్రభుత్వం డబ్బులు ఇవ్వకపోవడంతో, కాలేజీ వాళ్లు తల్లిదండ్రుల దగ్గర వసూలు చేసుకోవాలని తీర్పు ఇచ్చిందని వివరించారు. ఇలాంటి తీర్పు వచ్చిన తర్వాత విద్యార్థుల కాలేజీ చదువులు అంధకారంలో కూరుకుపోయినా ప్రభుత్వానికి సిగ్గనిపించడం లేదన్నారు. రేవంత్‌రెడ్డి వచ్చాక రైతుబంధు పూర్తిగా ఆగిపోయిందనీ, చివరికి రైతన్నలకు j□రియా బస్తాలు కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. పండించిన ధాన్యంతోపాటు ఇతర పంటలను కొనుగోలు చేయకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో రైతుబంధు ఏమోగానీ రాహుల్‌బంధు మాత్రం అమలవుతున్నదని ఎద్దేవా చేశారు. పాలవ□రు బిడ్డ అని చెప్పుకుంటూ కనీసం మహబూబ్‌నగర్ జిల్లాకైనా ఒక్క మంచి పని చేశాడా అన్న విషయాన్ని ప్రజలు ఆలోచించాలని కోరారు. రేవంత్‌రెడ్డి ఎన్నికలప్పుడు అడ్డగోలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చి వ□దు నెలల్లో అమలు చేస్తామని చెప్పి, 30 నెలల తర్వాత కూడా వాటిని అమలు చేయడం లేదన్నారు. అలాంటి వ్యక్తిని ఏమనాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే జి జైపాల్‌యాదవ్, నాయకులు ఉప్పల వెంకటేశ్, గోలి శ్రీనివాస్‌రెడ్డి, విజితారెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పెంటగాన్‌లో ముసలం

వాషింగ్టన్: ఇరాన్‌తో యుద్ధం మొదలైన రోజే అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదానికి ఆ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ హతమైన విషయం విదితమే. దాంతో అక్కడ పాలనా వ్యవస్థ కూలిపోయి, తమ అనుకూల ప్రభుత్వం ఏర్పడుతుందని అమెరికా భావించింది. కానీ అలా జరగగా పోగా సీన్ రివర్స్ అయ్యింది. తమ మిలిటరీ శక్తి ముందు ఇరాన్ నిలబడలేదన్న అంచనాలు తప్పాయి. దాంతో యుద్ధం ముగింపు కోసం అమెరికా మల్లగుల్లాలు పడు తోంది. ఈ నేపథ్యంలో యుద్ధంపై అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌నకు రక్షణశాఖ ప్రధాన కార్యాలయం పెంటగాన్ నుంచి సరైన సమాచారం అందడం లేదన్న వార్తలు వస్తున్నాయి.యూఎస్ రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ చైర్మెన్ జనరల్ డాన్ కెయిన్ ఇస్తున్న వివరాలపై ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఆందోళన వ్యక్తం చేసినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు పేర్కొం టున్నాయి. వాస్తవానికి యూఎస్ రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్ యుద్ధం తో ప్రయోజనం పొందటానికి ట్రంప్ కార్యాలయాన్నే వేదికగా మార్చుకున్నారని మీడియా కథనాలు వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు హెగ్సెత్‌పైనే అను మానాలు వ్యక్తమవుతున్నాయి.

**భిన్న వాదనలు..**

ఇరాన్ సైనిక శక్తిని భారీగా దెబ్బతీశామని, అమెరికాలో ఆయుధ నిల్వలు మెరుగ్గానే ఉన్నాయని పీట్ హెగ్సెత్, కెయిన్ చేస్తున్న ప్రకటనలపైనే భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. అధ్యక్షుడు ట్రంప్‌నకు ఇస్తున్న ఆ సమా చారంపై అంతర్గత సమావేశంలో వాన్స్ పదేపదే ప్రశ్నలు వేసినట్టు తెలిసింది. వాస్తవానికి అమెరికా వద్ద కీలక క్షిపణి నిల్వలు తరిగిపోతున్నట్టు వస్తున్న కథ నాలు యూఎస్ పెద్దలకు మింగుడు పడటంలేదు. ఈ నేపథ్యంలో నిల్వల తరుగుదలను తక్కువ చేసి చూపిస్తు న్నారా..? అని వారిని అడిగినట్టు తెలు స్తోంది. భవిష్యత్తులో రష్యా, ఉత్తర కొరియా, చైనాలతో ఏవైనా ఘర్షణలను ఎదుర్కోవాల్సివస్తే.. ఈ క్షిపణి నిల్వల కొరత తీవ్ర పరిణామాలకు దారి తీయొచ్చని ఉపాధ్యక్షుడు ఆందోళన వ్యక్తం చేసినట్టు లీకులు వస్తున్నాయి.

# అతిగా ప్రవర్తిస్తే ప్రజలు హర్షించరు

అమరావతి: తెదేపా నేతలు, కార్యకర్తలు అతిగా ప్రవర్తిస్తే ప్రజలు హర్షించరని, ఎవరైనా అధికారం ఉందని ఇగోలకు పోతే భవిష్యత్తులో నష్టం జరుగుతుందని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ''తెదేపా అంటేనే క్రమశిక్షణ. కార్యకర్తల నుంచి అధ్యక్షుడి వరకు క్రమశిక్షణతో పని చేయడం పార్టీ మూల సిద్ధాంతం. ప్రజలతో సౌమ్యంగా ఉండాలి. ప్రజలకు అందుబాటులో ఉంటూ.. వారికి, ప్రభుత్వానికి వారధిగా పని చేయాలి'' అని నేతలు, కార్యకర్తలకు సూచించారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో బుధవారం పార్టీ కొత్త కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి చంద్రబాబు హాజరయ్యారు. పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. ''వివాదాలు, దాడులు, బూతులు, గొడవలు, సెటిల్మెంట్లకు దూరంగా ఉందాం. మనపై ప్రజలు నమ్మకం పెట్టుకున్నారు. మనల్ని గమనిస్తున్నారు. నేతలు తమ కింద వాళ్లకు సత్ప్రవర్తన నేర్పించాలి. తప్పులు చేయొద్దు. కీలక పదవుల్లో ఉన్న వారు తప్పు చేస్తే మీడియాలో పతాక వార్తలుగా వస్తాయి. పార్టీ క్రమశిక్షణను కాపాడాలి. వైకాపా పాలకుల అహంకారాన్ని చూశాం. ప్రజలు ఆ పార్టీకి బుద్ధి చెప్పారు. వన్‌టైం ఎమ్మెల్యేలుగా ఉండొద్దు. మళ్లీ మళ్లీ ఎన్నిక కావాలి. అందరూ మనస్పర్థలు లేకుండా పని చేయాలి. తాను లేకుండా ఎంపీలు తమ ప్రాంతానికి రాకూడదని ఎమ్మెల్యేలు అనడం సరైంది కాదు. టికెట్ ఇచ్చిన వారి వెంటే తెదేపా కేడర్ ఉంటుంది. నాయకులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఎమ్మెల్యేల అనుమతులతో పదవులు ఇవ్వరు. పార్టీలో ముందు నుంచి ఉన్నాను గౌరవం ఇవ్వాలి? అంటే ఇంటికి పిలిచి కాఫీ ఇస్తాను. పనిచేసే వారికి, రాష్ట్రానికి ఉపయోగపడేవారికే పదవులిస్తాం'' అని చంద్రబాబు తెలిపారు.

# ‘గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ హబ్’గా హైదరాబాద్

హైదరాబాద్: హైదరాబాద్‌ను ‘గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ హబ్’గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ‘గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)’ను కేవలం ‘బ్యాక్ ఆఫీస్’ ఆపరేషన్లకే పరిమితం కాకుండా.. ‘స్ట్రాటజిక్ ఇన్నోవేషన్స్, హై వాల్యూ ప్రొడక్టివిటీ’కి కేంద్రాలైన ‘గ్లోబల్ వ్యాల్యూ సెంటర్లు(జీవీసీ)’గా మార్చేలా కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్రూయింగ్ కంపెనీ ‘హైనెకెన్’ నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ‘హైనెకెన్ బిజినెస్ సర్వీసెస్ ఇండియా’ పేరిట 76 వేల చ.అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన జీసీసీని బుధవారం మరో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ''హైనెకెన్ లాంటి దిగ్గజ సంస్థలు హైదరాబాద్‌ను ఎంచుకోవడం ఇక్కడి ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, రెడీ టూ కొలాబరేట్, రాష్ట్ర ప్రభుత్వ ప్రగతిశీల విధానాలు, పారిశ్రామిక ప్రగతికి నిదర్శనం. హైదరాబాద్ ప్రపంచ శ్రేణి వ్యాపార పరిష్కారాలకు చిరునామాగా మారుతోంది. అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు వ్యూహాత్మక కేంద్రాల ఏర్పాటుకు హైదరాబాద్‌నే మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయి. ఆ జాబితాలో 150 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన ‘హైనెకెన్’ చేరడంతో ‘తెలంగాణ బ్రాండ్’ మరింతగా విశ్వవ్యాప్తమవుతుంది. హైనెకెన్ జీసీసీ... ఫైనాన్స్, టెక్నాలజీ, ఎనలిటిక్స్ రంగాల్లో గ్లోబల్ సర్వీసులను అందించే స్ట్రాటజిక్ సెంటర్‌గా పనిచేస్తుంది. ప్రస్తుతం 300 మందికిపైగా నిపుణులకు ఇక్కడ ఉపాధి లభిస్తుంది. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 1,600కు చేరుకుంటుంది'' అని పేర్కొన్నారు. హైనెకెన్ గ్రూప్ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రో ప్రభుత్వపరం



హైదరాబాద్: మెట్రో రైలు మొదటి దశ ప్రాజెక్ట్ ప్రభుత్వపరమైంది. ఇన్నాళ్లూ ప్రైవేటు సంస్థ ఎల్‌అండ్‌టీ అధీనంలో ఉండగా రూ.1,461.47 కోట్లతో వందశాతం ఈక్విటీని కొనుగోలు చేయడం ద్వారా మెట్రోని తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశను హెచ్ఎంఆర్ఎల్ ద్వారా స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే నిర్ణయించింది. ఎల్‌అండ్‌టీతో కొద్దిరోజులుగా సంప్రదింపులు జరిపింది. ఈ నేపథ్యంలో హెచ్ఎంఆర్ఎల్ ఛైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, మెట్రోపాలిటన్ ఏరియా పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, ఎల్‌అండ్‌టీ మెట్రో రైలు (హైదరాబాద్) లిమిటెడ్ ఎండీ కేవీబీ రెడ్డి, ఎల్‌అండ్‌టీ ప్రతినిధి డి.కె.సేన్, ప్రభుత్వ పట్టణ రవాణా సలహాదారు, మెట్రోరైలు మాజీ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి బుధవారం సచివాలయంలో సమావేశమయ్యారు. హెచ్ఎంఆర్ఎల్, ఎల్‌అండ్‌టీ, ఎల్‌అండ్‌టీఎంఆర్‌హెచ్ఎల్ మధ్య షేర్ల కొనుగోలు ఒప్పందం కుదిరింది. ఒప్పందంపై సర్ఫరాజ్ అహ్మద్, డి.కె. సేన్, కేవీబీ రెడ్డి సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం ఎల్‌అండ్‌టీ హామీతో ఎల్‌అండ్‌టీఎంఆర్‌హెచ్ఎల్‌పై ఉన్న రూ.13,538.53 కోట్ల అప్పును(2026 ఏప్రిల్ 30వ తేదీ నాటికి) తెలంగాణ ప్రభుత్వ హామీతో రీఫైనాన్స్ చేస్తారు. ఈ లావాదేవీకి ట్రాన్సాక్షన్ అడ్వైజర్‌గా ఐడీబీఐ క్యాపిటల్ వ్యవహరించగా, లీగల్ అడ్వైజరీ సేవలను సరఫ్ అండ్ పార్టనర్స్ సంస్థ అందించనుంది.

# దేశ జనాభా 142.58 కోట్లు

హైదరాబాద్: ప్రస్తుతం దేశజనాభా 142.58 కోట్లు అని కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ పేర్కొంది. వీరిలో పురుషులు 73.20 కోట్లు, మహిళలు 69.38 కోట్లు. జనాభా ఏటా కోటి మంది చొప్పున 2036 నాటికి మరో 10 కోట్లు పెరుగుతుందని అంచనా వేసింది. ''భారతదేశంలో పురుషులుమహిళలు2025'' అనే పేరుతో తాజాగా విడుదల చేసిన ఈ నివేదికలో పలు అంశాలు ప్రస్తావించింది. 2017 23 మధ్యకాలంలో దేశంలో ప్రతి 1000 మంది బాలురకు బాలికల సగటు 904 నుంచి 917కు పెరగడం ఆశాజనకమని స్పష్టంచేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇది 914 కాగా.. పట్టణాల్లో 925. రాష్ట్రాల వారీగా చూస్తే అరుణాచల్‌ప్రదేశ్‌లో బాలికల నిష్పత్తి సగటు అత్యధికంగా 1085, నాగాలాండ్‌లో 1007.. గోవా 973తో వరుసగా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. తెలంగాణ (906), బిహార్(900), ఝార్ఖండ్(899)లు చివరి మూడు ర్యాంకుల్లో నిలిచాయి. ఏపీ 931 మందితో 17వ స్థానంలో ఉంది.





- * సుప్రీంకోర్టు న్యాయమూర్తుల్లో మహిళలు 3.03 శాతం
- * సుప్రీంకోర్టులో 33 న్యాయమూర్తుల పోస్టులుంటే మహిళలు 3.03 శాతం, మొత్తం హైకోర్టుల్లో 14.30 శాతం. తెలంగాణ హైకోర్టులో 25, ఏపీలో 15.15 శాతం. అత్యధికంగా సిక్కింలో 33.33 శాతం మంది ఉన్నారు.
- * దేశంలో సగటు అక్షరాస్యత 77.7%
- * దేశ సగటు అక్షరాస్యత 77.7 శాతంగా నమోదైంది.
- * దేశవ్యాప్తంగా... 2023 నాటికి అమ్మాయిల సగటు వివాహ వయసు 22.4, యువకులది 24.3.
- * దేశంలో అక్షరాస్యత ఆధారంగా సంతాన సాఫల్యత రేటును పరిశీలిస్తే ... 2023 నాటికి అత్యధికంగా ఇంటర్మీడియట్ వరకూ చదివిన వారిలో 75%, ప్రాథమిక విద్యలోపు వారిలో 70.3%, డిగ్రీ.. అంతకన్నా ఎక్కువ చదివిన వారిలో 69.7 శాతంగా ఉంది.

# పదో తరగతి ఫలితాల్లో గ్లోబల్ రెయిన్బో విద్యార్థుల ప్రతిభ

* మండలంలో ప్రథమ స్థానం



కూసుమంచి ప్రజా స్ఫూర్తి: కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్బో పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ చాటారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యధిక మార్కులు సాధించారు. మండలంలోని అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. పెరుగు శశి కుమార్ 576, అక్షయ 575, హర్షిత 567 మార్కులు సాధించారు. పరీక్ష రాసిన 27 మంది విద్యార్థులలో 14 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి 100% ఉత్తీర్ణతతో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా గ్లోబల్ రెయిన్బో జేవియర్ కళాశాలల కరస్పాండెంట్ మహమ్మద్ ఇర్షాద్ మాట్లాడుతూ.. ప్రతి ఏటా విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తున్నారని , గత పది సంవత్సరాలుగా మండలంలో మొదటి స్థానానికి కైవసం చేసుకోవడం సంతోషకరమన్నారు.

# కూసుమంచి మండలంలో గ్యాస్ దందా...!

* గ్యాస్ బుక్ చేసుకున్న లబ్ధిదారుల నుండి ఓటీపీలు సేకరణ
* డొమెస్టిక్ గ్యాస్ బండ సుమారు రెండు వేల వరకు విక్రయాలు




పాలేరు, ప్రజా స్ఫూర్తి: కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామంలో ఓ వ్యక్తి భారత్, హెచ్.పి, ఇండియ న్, గ్యాస్ లబ్ధిదారుల నుండి గ్యాస్ బుక్ చేసుకున్న లబ్ధిదారుల నుండి మీ ఓటీపీ చెప్పండి మీకు ఎప్పుడు కావాలంటే అప్పుడు గ్యాస్ బండ ఇస్తానని నమ్మబలికి వారి నుండి ఓటీపీ,గ్యాస్ బుక్,ఖాళీ గ్యాస్ బండ, సేకరించి గ్యాస్ బండలు తీసుకుని నిల్వ చేయడం ..వాటిని అవసర మైన గృహదారులకు సుమారు 2000 వరకు గ్యాస్ బండ విక్రయిస్తు న్నట్లు కొందరు ఆరోపిస్తున్నారు. ఈ దందాలో పాలేరు గ్రామానికి చెందిన కొందరు బలి కావడంతో ఫ్యామిలీలో గొడవలు.. రోడ్డు ఎక్కాయి. గ్యాస్ బండ ఇస్తానని చెప్పిన వ్యక్తి అదిగో.. ఇదిగో అంటూ కాలయాపన చేయడంతో తమ భార్యలు గొడవ చేస్తున్నారని వారు వాపోతున్నారు. మంచితనానికి పోతే మమ్మల్ని మోసం చేశాడని ఆరోపిస్తున్నారు. ఇప్పటి కైనా సివిల్ సప్లై అధికారు లు తూతూ మంత్రంగా తనిఖీలు చేయకుండా పూర్తి స్థాయిలో తనిఖీలు చేసి, ఇలాంటి వారిపై కేసు నమోదు చేయాలని గ్యాస్ లబ్ధిదారులు సివిల్ సప్లై అధికారులను కోరుతు న్నారు.

# నల్ల బెల్లం పట్టిక వాహనాన్ని పట్టుకున్న ఎక్సైజ్ సిబ్బంది



మహబూబాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ మండలం లోని, ముత్యాలమ్మ గూడెం, బోడగుట్ట తండ క్రాస్ వద్ద, గూడూరు వైపు నుండి మహబూబాబాద్ వచ్చే వాహనాలు తనిఖీ చేస్తుండగా నంబర్ లేని వాహనం ను తనిఖీల నిమిత్తం ఆపగా అందులోని ఇద్దరు వ్యక్తులు అట్టి వాహనాన్ని ఆపకుండా బోడగుట్ట తండా వైపు నుండి బయ్యారం రూట్ కు వెళ్తుండగా వారిని అధికారులు వెంబడించగా ఇద్దరు ముద్దాయిలు అట్టి వాహనాన్ని ఉప్పలపాడు గ్రామం అవతల వదిలేసి పారిపోవడం జరిగింది. అధికారులు, సిబ్బంది, వాహనం,అందులో కల (1500) కిలోల నల్ల బెల్లం,(150) కిలోల పటిక,(10) లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని,కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది, త్వరలోనే పారిపోయిన ముద్దాయిలను పట్టుకోవడం జరుగుతుంది.నాటుసార విక్రయం, రవాణా, నాటుసారా తయారీ కోసం ఉపయోగించే ముడి పదార్థాలు రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించే వారిపైన,సేవించే వారిపైన ఎక్సైజ్ ప్రత్యేక బృందాలు నిఘా పెట్టాయి.వారిపైన చట్టప్రకారం చర్యలు ఉంటాయి.తెలంగాణ ప్రభుత్వం లక్ష్యాలకు అనుగుణంగ డ్రగ్స్, గుడుంబ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో మీడియా, ప్రజలు, యువత ఎక్సైజ్ శాఖ కు సహకరించాలని విజ్ఞప్తి.దాడుల్లో ఎక్సైజ్ సీఐ లు చిరంజీవి, నీరజ ఎక్సైజ్ ఎస్సైలు అశోక్, మౌనిక, కిరీటి మరియు కానిస్టేబుల్స్ హరీష్, విజయ్,జాన్ పాషా పాల్గొన్నారు.

# తోటి గల్ఫ్ కార్మికునికి ఆర్థిక సహాయం అందజేత



ప్రజాస్ఫూర్తి , జన్నారం : మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కామన్‌పల్లి గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు వంగల సుధాకర్‌కు కామన్‌పల్లి గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో రూ.6,400 ఆర్థిక సహాయం అందజేశారు.దుబాయ్‌లో పనిచేస్తున్న సుధాకర్ ప్రమాదవశాత్తు కాలు విరిగి కంపెనీ సహాయంతో ఇండియాకు తిరిగి వచ్చారు.అనారోగ్య పరిస్థితులతో నడవలేని స్థితిలో ఉన్న సుధాకర్‌కు మానవత్వంతో స్పందించిన కామన్‌పల్లి గల్ఫ్ అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి రూ.6,400 రూపాయలు సేకరించి ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా సుధాకర్ కుటుంబ సభ్యులు గల్ఫ్ కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకుడు జనుగురు నాగరాజ్, అధ్యక్షుడు జాడి కిరణ్, సభ్యులు వంగల శేఖర్, చాట్ల తిరుపతి, జనుగురు వెంకటేష్, సత్తన్న, కొలిమికుంట లక్ష్మీపతి ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

* అధికారులకు జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాలు



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: తేమ శాతం నిర్ధారణలో ఎలాంటి లోపాలు లేకుండా, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను ఖచ్చితంగా పాటించి రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా పరీక్షించి వెంటనే కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. అన్నపరెడ్డి మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు. కేంద్రంలో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా స్వీకరిస్తున్నారా అనే విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, సంబంధిత అధికారులను వివిధ అంశాలపై ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధాన్యంలో తేమ శాతాన్ని నిర్ధారించడానికి ఉపయోగిస్తున్న మాయిశ్చరైజింగ్ యంత్రం పనితీరును కలెక్టర్ పరిశీలించారు. రైస్ మిల్లులకు ధాన్యం ట్యాగింగ్ విధానం, కొనుగోలు రిజిస్టర్ల నిర్వహణ, టోకెన్ పంపిణీ వ్యవస్థపై సమగ్ర సమాచారం సేకరించారు. టోకెన్లను సమయానికి జారీ చేసి రైతులు అనవసరంగా వేచి ఉండకుండా చూడాలని, ప్రతి రైతుకు పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. కొనుగోలు కేంద్రంలో సరైన రికార్డుల నిర్వహణ ఎంతో కీలకమని, ప్రతి నమోదు ఖచ్చితంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం రైతులకు మద్దతుగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి, ప్రతి రైతు లాభపడేలా చూడటం అధికారుల బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలలో తహశీల్దార్ స్వర్ణ, ఎంపిడిఓ మహాలక్ష్మి, ఎంపీఓ షబానా, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

# కోటి వృక్షార్చనలో మందుబాబుల చిందులు

* కోటి వృక్షార్చనలో మందుబాబుల చిందులు



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: పచ్చదనంతో కళకళలాడాల్సిన కోటి వృక్షార్చన ప్రాంగణం మందుబాబుల అడ్డాగా మారుతోంది. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్‌లోని రామచంద్ర తెలంగాణ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వృక్షార్చనలో మద్యం ఖాళీ సీసాలు కనిపించడం ఆందోళన కలిగిస్తోంది.అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రాత్రి వేళల్లో కొందరు అక్కడికి చేరుకుని మద్యం సేవిస్తూ అల్లర్లు సృష్టిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పచ్చదనాన్ని పెంపొందించాల్సిన ప్రదేశం మద్యం మయంగా మారడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో బుధవారం 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ ప్రాంగణాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులకు సమాచారం అందించి చర్యలు తీసుకునేలా చూస్తానని ఆమె తెలిపారు.అదే సమయంలో,కోటి వృక్షార్చన ప్రాంగణంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మద్యం తో పాటు గంజాయి సేవిస్తున్నారని అక్కడ ఆడుకుంటున్న చిన్నారులు తెలిపారు. వారిని ఎవరైనా ప్రశ్నిస్తే కోపంతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని కూడా పేర్కొన్నారు. ఈ పరిస్థితిపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, వెంటనే పోలీస్ పర్యవేక్షణ పెంచి, వృక్షార్చన ప్రాంగణాన్ని రక్షించాలని అధికారులను కోరుతున్నారు.

# ఎండల్లో ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి కూలింగ్ సిస్టమ్ మిల్టన్ ఫ్లాస్క్స్

* కూలింగ్ గాగుల్స్ పంపిణీ




మహబూబాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఆధ్వర్యంలో నెహ్రూ సెంటర్లో ఎండాకాలం ట్రాఫిక్ పోస్ట్ వద్ద ట్రాఫిక్ సిబ్బంది శ్రేయస్సు దృష్ట్యా ట్రాఫిక్ పోస్ట్లో వాటర్ మిస్ట్ స్ప్రింక్లర్స్ ఆధారిత కూలింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సిస్టమ్ ద్వారా నీటి మిస్ట్ రూపంలో చల్లదనం కలిగించడంతో, మండుతున్న ఎండల్లో విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి తక్షణ ఉపశమనం కలుగుతుంది. ట్రాఫిక్ సిబ్బందికి మిల్టన్ వాటర్ ఫ్లాస్క్స్ మరియు కూలింగ్ గాగుల్స్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం తీవ్ర ఎండల్లోనూ అంకితభావంతో పనిచేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్యం కాపాడటం పోలీస్ శాఖ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. వేసవి కాలంలో హీట్ స్ట్రోక్, డీహైడ్రేషన్ వంటి సమస్యలను నివారించేందుకు జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేసారు.ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ సిబ్బందిలో ఉత్సాహం పెంపొందడంతో పాటు, విధుల పట్ల మరింత నిబద్ధత పెరుగుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతిరావు, టౌన్ సీఐ మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్.ఐ అరుణ్ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది రాంచంద్రు, భాస్కర్, పాపాలల్ వెంకన్న, రామకృష్ణ, మోహన్,పాల్గొన్నారు

# అర్జీ ఏదైనా.. పరిష్కారం పక్కా!

* మూడు నెలల్లోగా పెండింగ్ సమస్యలన్నీ క్లియర్
* ఆరెంపుల క్లస్టర్ 'ప్రజాదర్బార్'లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గర్జన



పాలేరు, ప్రజా స్ఫూర్తి: ఖమ్మం రూరల్ లో ప్రజా ప్రభుత్వం ప్రజల ముంగిటకే వచ్చిందని, ప్రజలు ఇచ్చే ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

* గడువులోగా పరిష్కారం.. అధికారులకు ఆదేశం

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "సాధారణ సమస్యలను వారం రోజుల్లోనే పరిష్కరించాలని అధికారులకు సూచించాం. ఇక ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న దీర్ఘకాలిక సమస్యలకు గరిష్టంగా 3 నెలల గడువు విధిస్తున్నాం. ఈలోపు ప్రతి దరఖాస్తుకు ఒక స్పష్టమైన పరిష్కారం చూపడమే మా లక్ష్యం" అని ప్రకటించారు. ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న సాదాబైనామా సమస్యలను 45 రోజుల్లోనే కొలిక్కి తెస్తామని కీలక ప్రకటన చేశారు.

* పేదల సొంతింటి కల.. మా బాధ్యత

గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇళ్లు లేక ఇబ్బంది పడ్డ పేదలకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేశాం. ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేస్తూ పారదర్శకత పాటిస్తున్నాం అని తెలిపారు. త్వరలోనే రెండో దశ ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి శ్రీకారం చుడతామన్నారు. రూరల్ మండల పరిధిలోని 12 గ్రామాల్లో గత రెండున్నరేళ్లలో రూ.386 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు.

**అన్నదాతకు వెన్నుదన్నుగా..**

రైతుల సంక్షేమంలో తమ ప్రభుత్వం రాజీ పడదని మంత్రి స్పష్టం చేశారు. రూ. 20,656 కోట్లతో 25 లక్షల మందికి రైతు రుణమాఫీ పూర్తి చేశామని, సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తున్నామని గుర్తు చేశారు. కొత్త రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్ల కోసం వేచి చూస్తున్న అర్హులకు త్వరలోనే శుభవార్త చెబుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల చీఫ్ ఇంజనీర్లు, జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# పదో తరగతి ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా టాపర్ ఉమ్మగాని రిషిత



మహబూబాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి: పదవ తరగతి ఫలితాల్లో మహబూబాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ ఉమ్మగాని అరుణ్ కుమార్ అనిత దంపతుల కుమార్తె రిషిత 600 మార్కులకు గాను 589 మార్కులు సాధించి మహబూబాబాద్ జిల్లా టాపర్ గా నిలిచింది.జిల్లా టాప్ ర్యాంక్ సాధించిన రిషిత ను ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవీందర్ రావు, గౌతమి జూనియర్ కాలేజ్ డైరెక్టర్ సంధ్యారాణి, శ్రీ చైతన్య యాజమాన్యం, స్కూల్ అధ్యాపకులు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, ప్రదానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి,జిల్లా నాయకులు యాదగిరి, ఐజెయూ 143 నాయకులు గాడిపెల్లి శేఖర్ , అమ్మటి వెంకట్, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

# మాతా శిశు ఆరోగ్య అధికారి డాక్టర్ సారంగం పదవి విరమణ కార్యక్రమం



మహబూబాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాధికారి డా. సారంగం పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం స్థానిక ఐ యం ఏ హాల్ నందు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యఆరోగ్య అధికారి డా. రవి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మహబూబాబాద్ సూపరింటెండెంట్ డా. శ్రీనివాసరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా డా. రవి మాట్లాడుతూ, డా. సారంగం మాతా శిశు ఆరోగ్య రంగంలో చేసిన విశేష సేవలను కొనియాడుతూ, జిల్లాలో తల్లిశిశు మరణాల తగ్గింపులో వారి కృషి అమూల్యమని తెలిపారు. డా. శ్రీనివాసరావు మాట్లాడుతూ, డా. సారంగం సేవా భావం, కర్తవ్యనిష్ఠ, సహచరులతో కలిసిమెలిసి పనిచేసే తీరు అందరికీ ఆదర్శమని అభినందించారు.ఈ సందర్భంగా డా. సారంగం ను శాలువా,పుష్పగుచ్ఛాలతో సన్మానించి, స్మారక చిహ్నం అందజేశారు. డా. సారంగం తన సేవా కాలాన్ని స్మరించుకుంటూ, సహచరుల సహకారం వల్లనే విజయవంతంగా విధులు నిర్వహించగలిగానని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎమ్ఓ డా. జగదీశ్వర్,డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. సుధీర్ రెడ్డి, డీఐఓ డా. లక్ష్మీనారాయణ, రిటైర్డ్ డీఎంహెచ్ఓ డా. అంబరీష్, టీవీవీపీ సమన్వయకర్త డా. చింతా రమేష్, డా. వీరన్న, అసిస్టెంట్ డైరెక్టర్ ఇస్మాయిల్, స్థానిక వైద్యాధికారులు, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, రాజు, పురుషోత్తం, లోక్య, శ్రీనివాస్, రిటైర్డ్ హెచ్ ఈ ఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అభయాంజనేయ స్వామి ధ్వజస్తంభం, బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టపన



పాలేరు, ప్రజా స్ఫూర్తి: పాలేరు నియోజకవర్గ: కూసుమంచి మండలం కోక్యతండా గ్రామం నందు శ్రీ అభయాంజనేయ స్వామి, బొడ్రాయి, ధ్వజస్తం, ముత్యాలమ్మ విగ్రహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి కందాళ భక్తి మార్గంలో నడుస్తూ సేవా దృక్పథంతో మంచి మనసు దైవదర్శనం స్వీకరించారు గుడి నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ భక్తులందరూ భక్తి మార్గంలో నడవాలి మీకు ఎప్పుడు ఏ చిన్న సమస్య వచ్చినా అప్పుడు ఎలా ఉన్నాను ఇప్పుడు కూడా అలాగే ఉన్నాను దేవుని ఆశీస్సులు ఎప్పుడూ మీకు తోడుంటాయి .మన గ్రామ అభివృద్ధికి ఆలయ నిర్మాణానికి సహాయం అందించిన వారిని మనం తోడుండాలి అలాగే ఆలయ కమిటీ సభ్యులు కలిసి కందాళ ఉపేందర్ రెడ్డిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంటూరి శేఖర్, రామచంద్రనాయక్, బాలాజీ, రాజేష్,రవి,కోటి,బాబు నాయక్, సీతయ్య, గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ విద్యాసంస్థల ప్రభంజనం







నల్గొండ, ప్రజాస్ఫూర్తి : బుధవారం తెలంగాణ ప్రభుత్వం ఎస్ఎస్సి బోర్డు ప్రకటించిన పదోతరగతి ఫలితాలలో యస్ ఆర్ విద్యాసంస్థలు 600 మార్కులకు గాను 589 ,588,586,585, వంటి మార్కులతో పాటు నల్గొండ పట్టణంలోని ఎస్సార్ ప్రైమ్ స్కూల్ విద్యార్థి ప్రణీత్ 573 , చర్విత మరియు తేజస్విని 570, మన్విత 562 మార్కులతో పాటు 550కి పైగా 11 మంది విద్యార్థులు, 500 కు పైగా 48 మంది విద్యార్థులు అత్యున్నత ప్రతిభను కనబరిచారు. పాఠశాలలోని పరీక్ష కి హాజరైన అందరూ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం గర్వ కారణం అని నల్గొండ యస్ ఆర్ విద్య సంవస్థల జోనల్ ఇంచార్జ్ దోనాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అదే విధంగా విద్యార్థులను ఎస్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరద రెడ్డి,డైరెక్టర్ ఏ. సంతోష్‌రెడ్డి, సి ఈ ఓ సురేందర్ రెడ్డి, సి జెడ్ ఐ మనోజ్ , ప్రిన్సిపల్ రూప, డీన్ డి ఎన్ ఆర్ లు తో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులని అభినందించారు.

# ధాన్యం కొనుగోళ్ల లో వేగం పెంచండి


* **రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి**
* **జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్**



మహబూబాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి: జిల్లా కలెక్టర్ సీరోలు మండలం, ఉప్పరిగూడెం, కాంపల్లి, కురవి మండలలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా సహకార శాఖ 150, ఐకెపి 50, గిరిజన కార్పొరేషన్ 8, మెప్మా 1, శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొత్తం (209) కేంద్రాల నుండి రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సేకరించడం జరుగుతుందని, ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 3934.860 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు, అకాల వర్షాలు రానున్న నేపథ్యంలో రైతులను అప్రమత్తం చేయాలని టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం మ్యాచర్ వచ్చే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని, ధాన్యం కేంద్రాల వద్ద త్రాగునీరు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, రవాణా చేయు విషయంలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహనాలను సిద్ధం చేయాలని, గన్ని సంచులు, మ్యాచ్చర్ మిషన్లు, ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు, టెంట్లు, చేర్లు, తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు, కొనుగోళ్లు చేసిన దాన్యంకు సంబంధించి రైతుల ఖాతా వివరాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా పడే విధంగా సంబంధిత సెంటర్ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, సివిల్ సప్లై అధికారి రమేష్, మేనేజర్ సివిల్ సప్లై నరసింహారావు, సంబంధిత నిర్వాహకులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో నారాయణ విద్యార్థుల విజయకేతనం




ప్రజా స్ఫూర్తి ,భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో పాల్వంచ నారాయణ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి విశేష విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఖమ్మం ఏజీఎం రాంకీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు మాట్లాడుతూ, "మా విద్యార్థుల విజయంపై మాకు ఎంతో గర్వంగా ఉంది. వారి కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయి. భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఈ ఫలితాలలో విశాల్ 576 మార్కులు, పల్లవి 556 మార్కులు, ప్రణీత 547 మార్కులు, క్షేత్ర 507 మార్కులు, పూజిత్ సింహ 504 మార్కులు సాధించి టాప్ ర్యాంకులు సాధించడం ద్వారా పాఠశాల ఖ్యాతిని మరింత పెంచారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. క్రాంతి, కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చెంగిచెర్ల శ్రీ శ్రీ శ్రీ కామరాతి బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం



మేడిపల్లి , ప్రజాస్ఫూర్తి :మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో చెంగిచెర్లలో శ్రీ శ్రీ శ్రీ కామరాతి బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమనికి ముఖ్యఅతిధులుగా మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గ ఎంమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, భువగిరి పార్లమెంట్ ఇంచార్జి క్యామా మల్లేష్ కురుమ, బోడుప్పల్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెంగిచెర్ల మాజీ ఉపసర్పంచ్ కొత్త రవి గౌడ్,రాష్ట్ర హమలి సంఘం నాయకులు హమలి శ్రీనివాస్,పిర్జాదిగూడ మాజీ కార్పొరేటర్ కొడే పోచయ్య,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెంగిచెర్ల కురుమ సంఘం నాయకులు అతిధులను ఘనంగా సన్మానించారు.


# ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం వద్దు

**: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ, ప్రజాస్ఫూర్తి : ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియ లో రైతులకు ఎలాంటి ఆలస్యం, ఇబ్బందులు తలెత్తకుండా, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు . బుధవారం రఘునాథ్ పల్లి మండలం కోమల్ల లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టోకెన్ విధానంలో వచ్చిన ధాన్యాన్ని అదే రోజు తేమ శాతం నిర్ధారణ అనంతరం వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేసవి ఎండల నేపథ్యం లో రైతులు, నిర్వాహకులు అవసరమైన జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. ఈ తనిఖీ లో అయన వెంట సంబంధిత శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

# కంఠమేశ్వర స్వామి, రేణుక ఎల్లమ్మ తల్లి పండుగ లో పాల్గొన్న ఎమ్మెల్యే



జనగామ, ప్రజాస్ఫూర్తి,: జిల్లా లోని లింగాల ఘణపురం మండలం నెలపోగుల గ్రామంలో నిర్వహించిన శ్రీ కంఠమేశ్వర స్వామి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పండుగకు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవాలయంలో అమ్మవారిని, కంఠమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సుఖశాంతు లతో, ఆయురారోగ్యాల తో ఉండాలని, ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసీ, జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివకుమార్, స్థానిక సర్పంచ్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేవాలయాలు ప్రజలను ఐక్యంగా ఉంచుతాయి

* **మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : దేవాలయాల నిర్మాణం ప్రజలను ఐక్యంగా ఉంచి, ఆనందకరమైన వాతావరణాన్ని కల్పిస్తుందని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.బుధవారం ఆయన నల్లగొండపట్టణంలోని 41వ డివిజన్ పరిధిలోని పద్మావతి నగర్ కాలనీ పార్క్లో నూతనంగా నిర్మించనున్న శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించడం ఎంతో శుభపరిణామమని అన్నారు. ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు ఆ స్వామిని దర్శించుకునే సందర్భంలో స్థానికంగా ఆలయం నిర్మించుకోవడం ఈ ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మికంగా ఎంతో మేలు చేస్తుందన్నారు.పార్క్ అభివృద్ధి కోసం రూ.70 లక్షలతో పనులు ప్రారంభించామని, ఇప్పటికే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు ఇదే పార్కులో కాలనీవాసులు సుమారు రూ.2 కోట్లతో నిర్మిస్తున్న ఈ దేవాలయానికి తన వంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. నల్గొండ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్న మంత్రి, మేయర్ పట్టణంలోని ప్రతి వార్డులో తిరుగుతూ పచ్చదనం, చెట్ల పెంపకంపై అవగాహన కల్పిస్తున్నారని ప్రశంసించారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఇలాంటి దేవాలయాల నిర్మాణం ప్రజలను ఐక్యంగా ఉంచి, ఆనందకరమైన వాతావరణాన్ని కల్పిస్తుందని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి , స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు వేణుగోపాల్ రెడ్డి, కవిత, పద్మావతి కాలనీ అధ్యక్షులు నేతి రఘుపతి, కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు వెంకటరమణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక టిఏసిఇ చికిత్సతో

# లివర్ క్యాన్సర్ రోగికి కొత్త జీవితం

* **మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విజయవంతమైన చికిత్స.**




నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : హెపటోసెల్యులార్ కార్సినోమా సాధారణంగా లివర్ క్యాన్సర్గా పిలవబడే ఈ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనదని , వేగంగా ప్రగతిచెందే క్యాన్సర్లలో ఒకటి. ఇది సాధారణంగా క్రానిక్ లివర్ డిసీజ్ ఉన్నవారిలో అభివృద్ధి చెందుతుందని హెపటైటిస్, ఫ్యాటీ లివర్, మద్యం సేవనం వల్ల కలిగే లివర్ నష్టం, సిరోసిస్ వంటి కారణాల వల్ల ఈ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయిఅనీ యశోద ఆసుపత్రి డాక్టర్ రోహిత్ రెడ్డి డాక్టర్ సంకేత్ కులకర్ణలు తెలిపారు బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ లివర్ క్యాన్సర్లో ప్రధాన సమస్య ఏమిటంటే, ఇది ప్రారంభ దశల్లో పెద్దగా లక్షణాలు చూపించదని బరువు తగ్గడం, ఆకలి తగ్గడం, అలసట, కడుపులో నొప్పి లేదా వాపు, పసుపు వంటి లక్షణాలు కనిపించే సమయానికి వ్యాధి ఇప్పటికే ముందడుగు వేసి ఉంటుందని తెలిపారు.దీంతో చాలా కేసులు ఆలస్యంగా గుర్తించబడుతూ, చికిత్స క్లిష్టంగా మారుతుందని హై రిస్క్ వ్యక్తుల్లో క్రమం తప్పకుండా స్క్రీనింగ్, సమయానుకూల పరీక్షలు, ట్యూమర్ మార్కర్ టెస్టులు చేయడం ద్వారా వ్యాధిని తొందరగా గుర్తించడం సాధ్యమవుతుందన్నారు. సరైన సమయంలో గుర్తించి చికిత్స చేయకపోతే, లివర్ ఫెయిల్యూర్, వ్యాధి వ్యాప్తి, ప్రాణాపాయం వంటి తీవ్రమైన సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. అయితే, ఆధునిక వైద్య సాంకేతికతతో ట్రాన్స్ ఆర్టీరియల్ కీమోఎంబోలైజేషన్ వంటి మినిమల్ ఇన్వేసివ్ చికిత్సలు, మల్టీడిసిప్లినరీ వైద్య సేవలతో క్లిష్టమైన కేసుల్లో కూడా మంచి ఫలితాలు సాధ్యమవుతున్నాయి అన్నారు. ఈ నేపథ్యంలో, లివర్ క్యాన్సర్తో బాధపడుతున్న 60 ఏళ్ల పురుష రోగికి మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యాధునిక మినిమల్ ఇన్వేసివ్ చికిత్స ద్వారా విజయవంతంగా చికిత్స అందించామని ఈ రోగి క్రానిక్ లివర్ డిసీజ్, టైప్2 డయాబెటిస్, హైపర్టెన్షన్ వంటి సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చాడని వైద్యులు సమగ్ర పరీక్షలు నిర్వహించి, టార్గెటెడ్ థెరపీ అయిన చేయాలని నిర్ణయించారన్నరు అత్యాధునిక ఇంటర్వెన్షనల్ చికిత్సడా. రోహిత్ రెడ్డి ఎల్ (కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్) పర్యవేక్షణలో, డా. సంకేత్ కులకర్ణి (కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్) నేతృత్వంలో ఈ నెల 16న ప్రక్రియను విజయవంతంగా నిర్వహించా మన్నారు. ట్యూమర్కు రక్తాన్ని అందించే రక్తనాళాలను గుర్తించి సూపర్సెలెక్టివ్ క్యాథెటరైజేషన్ కీమోథెరపీ (డాక్సోరుబిసిన్)ను నేరుగా ట్యూమర్లోకి పంపించడంట్యూమర్కు రక్త సరఫరాను అడ్డుకునే ఎంబోలైజేషన్ఈ విధానం ద్వారా ఆరోగ్యకరమైన లివర్ కణజాలానికి నష్టం లేకుండా ట్యూమర్ను నియంత్రించారు. రోగికి ఉన్న ఇతర వ్యాధులను దృష్టిలో ఉంచుకుని పలు విభాగాల వైద్యులు కలిసి చికిత్స అందించారు:డా. శశి కిరణ్ ఎ (నెఫ్రాలజిస్ట్) - కిడ్నీ సమస్యల పర్యవేక్షణ డా. ఎన్. రవిశంకర్ రెడ్డి (గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ & హెపటాలజిస్ట్) - లివర్ సమస్యల నిర్వహణ, డా. కృష్ణ మోహన్ రెడ్డి జి (ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్) - షుగర్ ,. సాధారణ ఆరోగ్య పర్యవేక్షణ జరిగిందన్నారు.

# అన్నదాతకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

* **షాద్నగర్ మార్కెట్ యార్డులో మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం**



ప్రజాస్ఫూర్తి, షాద్నగర్ : అహోరాత్రులు శ్రమించి సాగు చేసే అన్నదాతలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం షాద్నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన అధికారికంగా ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ బస్వం, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ లతో కలిసి ఆయన ఈ కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు కంట కన్నీరు రాకూడదన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయాన్ని పండుగలా మార్చేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని, దళారుల మాయమాటలు నమ్మి రైతులు తక్కువ ధరకే పంటను అమ్ముకొని మోసపోవద్దని హితవు పలికారు. ధాన్యం అమ్మకం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం కొనుగోలుదారుల వద్దనే పంటను విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల వివరాలను వెల్లడిస్తూ మొక్కజొన్నకు క్వింటాల్కు ₹2,400 మద్దతు ధర కల్పిస్తున్నామని, అలాగే వరి ఏగ్రేడ్ రకానికి ₹2,389, సాధారణ రకానికి ₹2,369 కేటాయించినట్లు ఎమ్మెల్యే వివరించారు. వీటికి అదనంగా ప్రభుత్వం రైతులకు బోనస్ కూడా అందజేస్తూ అండగా నిలుస్తోందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్ణాకర్, కొత్ర రవి, జానంపేట సురేష్ గౌడ్, పంది వెంకటరెడ్డి, భరత్ లాహోటి, సందీప్ కుమార్, మార్కెట్ సెక్రెటరీ శ్రీనివాస్, అగ్రికల్చర్ ఏఓ నిశాంత్ కుమార్, పిఏసిఎస్ సెక్రటరీ రఘునందన్, వివిధ విభాగాల అధికారులు, మార్కెట్ కమిటీ సభ్యులు, నియోజకవర్గ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో భరోసా కేంద్రం అవగాహన




జనగామ,ప్రజాస్ఫూర్తి: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో భరోసా కేంద్రం సిబ్బంది బుధవారం మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా భరోసా కేంద్రం అందించే సేవలతో పాటు పితృస్వామ్యం, స్త్రీ ద్వేషం, లైంగిక దోపిడీ, బాల్య వివాహాలు, బాలల పై లైంగిక వేధింపులు వంటి సామాజిక సమస్యల పై వివరించారు. సైబర్ స్టాకింగ్, సైబర్ మోసాలు, సైబర్ భద్రత పై జాగ్రత్తలు తెలియజేశారు. బాలల హెల్ప్లైన్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ 1930 వంటి అత్యవసర సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి, భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.


# సేవలోనే దైవకృపం ఉంది

* **మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి**



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్: మండలం పుల్చర్లకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోనీ వాచ్య తండా లో నిర్మాణం చేపట్టిన హనుమాన్ ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి 101000/ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి ముందుకు వచ్చి విరాళం అందించడం హిందూ సంప్రదాయాల పట్ల ఆయనకున్న భక్తి, సేవాభావానికి నిదర్శనమని కొనియాడారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు నరేందర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత అందంగా తీర్చిదిద్దనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ యువకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని హనుమాన్ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్, ఉప సర్పంచ్, మాజీ ఉప సర్పంచ్, నాయకులు యువకులు పాల్గొన్నారు.

# టీ జీ ఎం ఆర్ ఎస్ ఫరూక్ నగర్ స్కూల్ పదవ తరగతి ఫలితాల్లో విజయదుందుబి



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని టీజీ ఎంఆర్ఎస్ స్కూల్స్ ఫరూక్నగర్ విజయ దుందుభి మోగించింది. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థిని బ్యులా గ్రేస్ 564/600.. శ్రీజ 550/600.. అర్షియా బేగం 550/600 షాద్ నగర్ పట్టణంలో తమదైన శైలిలో విద్యార్థులను చక్కని క్రమశిక్షణతో తీర్చిదిద్దారని విద్యార్థుల తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ ప్రిన్సిపల్ కే అనూష మీడియాతో మాట్లాడుతూ.. మా యొక్క స్కూల్ నందు 54 మంది విద్యార్థులలో 27 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు.నూరు శాతం విద్యార్థులు పదవ తరగతిలో పాసైన విద్యార్థినిలు మంచి మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని విద్యార్థినిలకు అభినందనలు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక సిబ్బందికి విద్యార్థుల వారి తల్లిదండ్రులు శుభాభినందనలు తెలిపారు.

# సమాజంలో జైళ్లశాఖ పాత్ర కీలకం

**: డీజీపీ శివధర్రెడ్డి**

చంచల్గూడ : సమాజంలో జైళ్లశాఖ పాత్ర అత్యంత కీలకమని డీజీపీ శివధర్రెడ్డి అన్నారు. చంచల్గూడ జైళ్ల శిక్షణా సంస్థలో దిల్లీ తిహాడ్ జైలు సిబ్బందికి ప్రాథమిక శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రసంగించారు. నేరాలు చేసిన వారిలో పరివర్తన తీసుకురావాల్సిన బాధ్యత జైలు అధికారులపై ఉందన్నారు. దిల్లీ తిహాడ్ జైలు సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి తెలంగాణ జైళ్ల శాఖను ఎంపిక చేయడం గర్వించదగ్గ విషయమని చెప్పారు. ఇక్కడ 400 మందికి పైగా సిబ్బందికి శిక్షణ ఇచ్చే సామర్థ్యం ఉందని డీజీ డా.సౌమ్యమిశ్రా తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



భూపాలపల్లి, ప్రజాస్ఫూర్తి : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు పెద్దకుంటపల్లిలో ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం భూపాలపల్లి మండలం కమలాపురం సమీపంలోని మల్లంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో సాయి లత మోడల్ స్కూల్ విద్యార్థినికి 593 మార్కులు





జీడిమెట్ల , ప్రజాస్ఫూర్తి : పదవ తరగతి ఫలితాలలో షాపూర్ నగర్ లోని సాయిలత మోడల్ స్కూల్ విద్యార్థిని భవ్య శ్రీ 593 మార్కులు సాధించి కుత్బుల్లాపూర్ మండలంలో టాప్ ర్యాంకర్ గా నిలిచింది. మండలంలోని అత్యధిక మార్కులు సాధించిన వై భవ్య శ్రీ ని పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. మండలంలోని మొదటి స్థానంలో రావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ జనార్ధన్ దయాకర్ హర్షం వ్యక్తం చేశారు. తమ పాఠశాల విద్యార్థిని 600 మార్కులకు 593 మార్కులు రావడం గర్వకారణంగా ఉందన్నారు. పదవ తరగతి పరీక్షలకు తమ పాఠశాల నుంచి 35 మంది విద్యార్థులు హాజరు కాగా 35 మంది ఉత్తీర్ణత సాధించడం గొప్ప విజయం అన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఉన్నత స్థానాలు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# పదో తరగతి పరీక్షా ఫలితాలలో ప్రతిభ కనబరిచిన వైష్ణవి విద్యా సంస్థల విద్యార్థులు










జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో వైష్ణవి విద్యా సంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఈ ఫలితాలలో యూసుఫియా బేగం(584/600), ఎం.శివాని (566/600), ఆర్.శ్వేత (562/600), ఎం.సాయి ప్రణీల్( 561/600), ఆర్.ధరణి (561/600),ఆర్.అనూష (558/ 600), పీ.నోహితి (555/600), బీ..జ్యోతి ప్రకాష్ (555/600), పీ.జశ్వంత్ (554/ 600), వై.హరినాక్ష(554/600), టి.సాయినిఖిత (553/600), ఎం.రాధిక (552/600 ) అద్భుతమైన మార్కులు సాధించి ఈ ప్రాంతానికే తలమానికంగా నిలిచారు ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో విద్యా సంస్థల చైర్మన్ చెప్యాల నర్సింహులు గౌడ్ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. మా విద్యార్థుల విజయంపై మాకు ఎంతో గర్వంగా ఉంది. వారి కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు. ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ ఉన్నత చదువుల్లో రానిస్తూ ఈ ప్రాంతానికి,తల్లిదండ్రులకు, గురువులకు,పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శిల్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటకే పాలన.. సమస్యల పరిష్కారమే లక్ష్యం..!

*** పాలేరు ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ప్రజాస్ఫూర్తి / ఖమ్మం జిల్లా : పాలేరు నియోజకవర్గం, కూసుమంచి :ప్రజల సమస్యలను వారి గడప వద్దే పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పాలేరులోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమస్యలకు డెడ్‌లైన్ ప్రజల నుంచి వచ్చిన న్యాయబద్ధమైన దరఖాస్తులన్నింటినీ మూడు నెలల్లోగా పరిష్కరించేందుకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించామన్నారు. క్లస్టర్ విధానం పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని 3 క్లస్టర్లుగా విభజించి, ప్రతి దరఖాస్తుపై జవాబుదారీతనంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూములకు 'భూధార్' భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం మనిషికి ఆధార్ లాగే, ప్రతి భూమికి 'భూధార్' నంబర్ ఇస్తున్నాం అని కూసుమంచి మండలంలో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. నిర్మాణ పురోగతిని బట్టి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా బిల్లులు జమ చేస్తున్నాం అని తెలిపారు. మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువత కోసం మే 4న ఖమ్మంలో భారీ జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. 80కి పైగా కంపెనీలు ఇందులో పాల్గొంటాయి అని తెలిపారు. నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు భరోసా వరి, మొక్కజొన్న పంటలను మద్దతు ధరకే కొనుగోలు చేస్తున్నామన్నారు. నిధులను రికార్డు సమయంలో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. అధికారులకు ఆదేశం భూసేకరణ వంటి పెండింగ్ అంశాలను వారం రోజుల్లోగా పరిష్కరించాలని యంత్రాంగాన్ని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రెడ్డి కుల పేదలతో పాటు ఇతర కులాల పేదలను కూడా అభివృద్ధి చేయాలి

*** శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి.**

నల్లగొండ , ప్రజాస్ఫూర్తి : రెడ్డి కులంలోని పేదలతో పాటు ఇతర కులాలలోని పేదలను కూడా సమానంగా అభివృద్ధిలోకి తీసుకురావడానికి కృషి చేయాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక వేడుక ఫంక్షన్ హాల్ లో జరిగిన రాజ్ బహదూర్ వెంకటరామిరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ నూతన కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ముఖ్య అతిథులుగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు పాల్గొని మాట్లాడారు. రెడ్డి సంఘం ఏ కార్యక్రమం చేపట్టిన పేదల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. రైతులంటే రెడ్డి లంటే ప్రజలలో గౌరవం ఉందని వాటిని కాపాడుకోవాలని అన్నారు. పేద రైతులు వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించుకోలేకపోతారని రాజ్ బహదూర్ వెంకటరామరెడ్డి ఎడ్యుకేషన్ అండ్ సొసైటీ వారి ఉన్నత చదువుకు సహకరించాలన్నారు. ఐక్యత ప్రధానమని ఐక్యంగా ఉంటే దేనినైనా సాధించవచ్చు అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జన గణనలో రెడ్డిలు 4.8 % ఉన్నారని అందులో ఉన్న పేదలందరినీ బాధ్యతగా ముందుకు తీసుకురావాలన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి వెంటనే రైతు భరోసా వేయాలని అన్నారు. ఉచితలతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలహీన పడిపోయిందని గత ప్రభుత్వం చేసిన అప్పులకే కోట్ల రూపాయల వడ్డీలు కడుతున్నామని ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ఉచితాలు పెన్షన్లు వడ్డీలు కట్టడంతోపాటు అభివృద్ధి పథకాలు కూడా చేపట్టాల్సి ఉందన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా లక్ష ఎకరాలకు. సాగునీరు అందిస్తున్నామని, ఎస్ ఎల్ వి సి స్వరంగం పనులు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు 7ర్యాంక్ సాధించిన విద్యార్థులకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 50 వేల రూపాయల బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో నల్లగొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి.ట్రస్ట్ చైర్మన్ గోపాల్ రెడ్డి మాజీ అధ్యక్షులు ట్రస్ట్ కమిటీ సభ్యులు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

*** రైతులకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ : ఎమ్మెల్యే జీఎస్సార్**



భూపాలపల్లి రూరల్: గణపురం మండలాల్లో పి.ఎ.సి.ఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బుధవారం ప్రారంభించారు. భూపాలపల్లి రూరల్ మండలంలోని మోరంచపల్లి, గణపురం మండలంలోని కర్కపల్లి, గాంధీనగర్, మైలారం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులతో మాట్లాడారు. రైతులు పండించిన సన్న ధాన్యానికి ప్రభుత్వం రూ.2,389 మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అందిస్తోందన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని సూచించారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహిస్తామని తెలిపారు. ధాన్యంలో తాలు రాకుండా కోత యంత్రాల ఆర్పిఎం 18 నుంచి 20 మధ్య ఉండేలా, బ్లోయర్ ఆన్‌లో ఉంచేలా యంత్రాల యజమానులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు, కొలతలు సక్రమంగా పాటించాలని సూచించారు. రైతులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో జిల్లా డీఎస్ఓ, డీఎం, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మే 2న మెగా జాబ్ మేళా




నల్గొండ, ప్రజాస్ఫూర్తి : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మే 2న నల్గొండ జిల్లా కేంద్రంలోని న్యాక్ కేంద్రం లో ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా పై విస్తృత ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మెగా జాబ్ మేళా పైఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో సుమారు 80 కంపెనీలలో 4000ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని ,ఇంకా ఇతర ఫ్యాక్టరీల్లో ఖాళీలు ఉంటే వెంటనే సమాచారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మెగా జాబ్ మేళాకు ఎక్కువ మంది నిరుద్యోగులు హాజరయ్యేలా విస్తృత ప్రచారం చేపట్టాలని చెప్పారు. ఆర్టీసీ అధికారులు బస్టాండ్ నుండి ప్రత్యేక సర్వీస్ బస్సులు నడపాలని చెప్పారు.ఎండ తీవ్రత దృష్ట్యా వైద్యశాఖ అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. జిల్లాలోని 7 మున్సిపాలిటీల కమిషనర్లు, సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహించి, ఎక్కువ మంది యువత జాబ్ మేళాకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మెగా జాబ్ మేళాకు వచ్చే వారికి త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు వంటి కనీస వసతులు కల్పించాలని అన్నారు. విద్యుత్ అధికారులు కార్యక్రమం జరుగుతున్నంతసేపు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని అన్నారు. ఈ మెగా జాబ్ మేళా లో ఇంటర్ నుండి పి జి వరకు చదివిన నిరుద్యోగ యువత మాన్యుఫాక్చరింగ్,బ్యాంకింగ్, డిజిటల్ మీడియా,ఫైనాన్స్,హెల్త్ కేర్, ఐ టి,బిజినెస్ సర్వీసులు,కస్టమర్ సర్వీసులు,లాజిస్టిక్,హాస్పిటాలిటీ రంగాలలో ఉద్యోగాలు పొందవచ్చన్నారు.జాబ్ మేళా కుహాజరయ్యే నిరుద్యోగ యువతవెబ్ సైట్ ద్వారా లేదా క్యూ ఆర్ కోడ్ స్కాన్ ద్వారా ఆన్ లైన్ లో పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. వివరాలకు జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి ఫోన్ నంబర్ 8074487020 ను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి ఏ ఎస్ పి రమేష్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా క్రీడల అధికారి అక్బర్ అలీ, పరిశ్రమల జనరల్ మేనేజర్ సతీష్, జిల్లా ఉపాధి కల్పనాధికారి పద్మ, నల్గొండ, యాదాద్రి, సూర్యపేట జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

### పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన

# చైతన్య విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : విడుదలైన పదో తరగతి ఫలితాల్లో జగద్గిరిగుట్ట, మగ్దుంనగర్‌లోని చైతన్య విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. పాఠశాలకు చెందిన:రాజనందిని: 574/600 మార్కులు,హెప్సిబా : 565/600, కె. వైష్ణవి: 563/600,రుద్రాక్ష్ కుమార్ గుప్త : 560/600,కె. డిస్నిక: 556/600,టి. దీప్తి: 554/600,సాధించి అగ్రస్థానంలో నిలిచారు. 500లకు పైగా మార్కులు (23మంది) సాధించి పాఠశాల కీర్తిని దశదిశలా చాటారు.ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మెన్ మరియు ట్రస్మా స్టేట్ ప్రెసిడెంట్ డా.శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ.. విద్యార్థుల క్రమశిక్షణ, ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఉన్నత స్థానాలు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల అవరణలో ఉపాధ్యాయులతో కలిసి పుష్పగుచ్చం అందజేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శివరాత్రి సాయితేజ, డైరెక్టర్లు శివరాత్రి మంగాదేవి, శివరాత్రి నిఖిల్, ఇంచార్జి ముత్యాల గీత, ఉపాధ్యాయులు సుధా, రాణి, రామకృష్ణ, రామ్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మే 2న మెగా జాబ్ మేళా




నల్గొండ, ప్రజాస్ఫూర్తి : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మే 2న నల్గొండ జిల్లా కేంద్రంలోని న్యాక్ కేంద్రం లో ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా పై విస్తృత ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మెగా జాబ్ మేళా పైఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో సుమారు 80 కంపెనీలలో 4000ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని ,ఇంకా ఇతర ఫ్యాక్టరీల్లో ఖాళీలు ఉంటే వెంటనే సమాచారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మెగా జాబ్ మేళాకు ఎక్కువ మంది నిరుద్యోగులు హాజరయ్యేలా విస్తృత ప్రచారం చేపట్టాలని చెప్పారు. ఆర్టీసీ అధికారులు బస్టాండ్ నుండి ప్రత్యేక సర్వీస్ బస్సులు నడపాలని చెప్పారు.ఎండ తీవ్రత దృష్ట్యా వైద్యశాఖ అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు.జిల్లాలోని 7 మున్సిపాలిటీల కమిషనర్లు, సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహించి, ఎక్కువ మంది యువత జాబ్ మేళాకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మెగా జాబ్ మేళాకు వచ్చే వారికి త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు వంటి కనీస వసతులు కల్పించాలని అన్నారు.విద్యుత్ అధికారులు కార్యక్రమం జరుగుతున్నంతసేపు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని అన్నారు. ఈ మెగా జాబ్ మేళా లో ఇంటర్ నుండి పి జి వరకు చదివిన నిరుద్యోగ యువత మాన్యుఫాక్చరింగ్,బ్యాంకింగ్,డిజిటల్ మీడియా,ఫైనాన్స్,హెల్త్ కేర్, ఐ టి,బిజినెస్ సర్వీసులు,కస్టమర్ సర్వీసులు,లాజిస్టిక్,హాస్పిటాలిటీ రంగాలలో ఉద్యోగాలు పొందవచ్చన్నారు.జాబ్ మేళా కుహాజరయ్యే నిరుద్యోగ యువతవెబ్ సైట్ ద్వారా లేదా క్యూ ఆర్ కోడ్ స్కాన్ ద్వారా ఆన్ లైన్ లో పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. వివరాలకు జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి ఫోన్ నంబర్ 8074487020 ను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి ఏ ఎస్ పి రమేష్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా క్రీడల అధికారి అక్బర్ అలీ, పరిశ్రమల జనరల్ మేనేజర్ సతీష్, జిల్లా ఉపాధి కల్పనాధికారి పద్మ, నల్గొండ, యాదాద్రి, సూర్యపేట జిల్లాల అధికారులు పాల్గొన్నారు.


# మేడే వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**: రాష్ట్ర అధ్యక్షుడు జమలయ్య పిలుపు**



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:141వ మేడే కార్మిక దినోత్సవాన్ని అన్ని అడ్డాల సభ్యులు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర అధ్యక్షుడు జమలయ్య పిలుపునిచ్చారు. అలాగే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలనే డిమాండ్‌తో అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా ముందుకు రావాలని ఆయన కోరారు.స్థానిక శేషగిరి భవన్‌లో జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముందుగా సూపర్ బజార్ అడ్డ అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. రన్నింగ్ ఆటో అడ్డా అధ్యక్షుడిగా ఎస్.డి. పాషా, దర్గా సెంటర్ అధ్యక్షుడిగా మోహన్‌ను ఎన్నుకున్నారు.అనంతరం మేడే ఉత్సవాలను విజయవంతం చేయాలని పోస్టర్లను ఆవిష్కరించి, నూతన అధ్యక్షులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ముఖ్య నాయకులు నారాటి ప్రసాద్, నాగేష్, రమేష్, భుక్య శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షుడు దేశీ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ 'జనాగ్రహ సభ'.. పోస్టర్ ఆవిష్కరించిన భాజపా



హైదరాబాద్: మే 10న పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రధాని మోదీ బహిరంగ సభకు 'జనాగ్రహ సభ'గా నామకరణం చేసినట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు వెల్లడించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో దీనికి సంబంధించిన పోస్టర్‌ను పార్టీ నేతలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. "లోక్‌సభ ఎన్నికల అనంతరం ప్రధాని మోదీ తొలిసారి హైదరాబాద్‌కు వస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రూ.7 వేల కోట్లకుపైగా నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. తెలంగాణ అభివృద్ధి జరగాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని ప్రజలు భావిస్తున్నారు. మహిళా రిజర్వేషన్లను కాంగ్రెస్ అడ్డుకుంది. ఉత్తరాది, దక్షిణాది పేరుతో విభజన రాజకీయాలు చేస్తోంది" అని రామచందర్‌రావు వ్యాఖ్యానించారు.

# 90ఏళ్ల మహిళ కేసు 2046కు వాయిదా.. మర్నాడే ఉత్తర్వులు రివర్స్

ముంబయి, ఏప్రిల్ 30: ఓ పరువునష్టం కేసు విచారణలో భాగంగా బాంబే హైకోర్టు న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. ఈ కేసులో 90ఏళ్ల వృద్ధురాలు మొండిపట్టుతో ఉండటంతో.. తదుపరి విచారణను 2046కు వాయిదా వేశారు. అయితే తర్వాత ఆ ఉత్తర్వులను మార్చారు. అసలు ఈ కేసు ఏంటంటే..? 2015లో ఈ కేసు మొదలైంది. అప్పుడు శ్యామ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో వార్షిక సమావేశం జరిగింది. అక్కడ జరిగిన కొన్ని ఘటనలతో మానసికంగా వేదన కలిగిందని ఆరోపిస్తూ.. 90 ఏళ్ల తరిణిబెన్, 57 ఏళ్ల ధ్వని దేశాయ్.. కొందరిపై 2017లో రూ.20 కోట్ల పరువునష్టం దావా వేశారు. ఏప్రిల్ 20న జరిగిన విచారణ సందర్భంగా ఇరు పక్షాలు రాజీకి యత్నించాలని బాంబే హైకోర్టు సూచించింది. ప్రతివాదులు బేషరతుగా క్షమాపణ చెప్పడానికి అంగీకరించినప్పటికీ.. ఆ 90 ఏళ్ల వృద్ధురాలు పట్టువదల్లేదు. దాంతో కేసు మళ్లీ మొదటికి వచ్చింది. దీనిపై మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ జితేంద్ర జైన్



అసహనం వ్యక్తంచేశారు. “కొందరు వ్యక్తుల మధ్య జరుగుతోన్న పోరు ఇది. వ్యవస్థను జామ్ చేసే కేసుల్లో ఇది ఒకటి. ఇలాంటి కేసుల వల్ల అత్యంత ప్రాధాన్యత ఉన్న కేసుల్ని న్యాయస్థానం చేపట్టలేకపోతోంది. ఈ కేసు వేసింది సూపర్ సీనియర్ సిటిజన్ అయినంత మాత్రాన ప్రాధాన్యం ఇవ్వలేం. 2046 తర్వాతే ఈ కేసు విచారణ చేపట్టాలి” అని ఆదేశించారు. అయితే బుధవారం ఆదేశాలను రివర్స్ చేశారు. జులై 15, 2026కి తదుపరి విచారణను వాయిదా వేస్తూ కొత్త ఉత్తర్వులు ఇచ్చారు.

# యూఏఈకి వెళ్లనున్న ప్రధాని మోదీ..?


ఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ మే నెలలో యూరప్ పర్యటనకు వెళ్లనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. నాలుగు ఐరోపా దేశాల పర్యటన సమయంలో మార్గమధ్యంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE)లో ఆగి.. ఆ దేశాధ్యక్షుడితో చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు సమాచారం. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ ఇంధన సరఫరాలో తీవ్ర సమస్యలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ సమయంలో ప్రధాని యూఏఈ అధ్యక్షుడితో సమావేశమవ్వనుండడం




ప్రాధాన్యం సంతరించుకుంది. ఇంధన సరఫరాతో పాటు ప్రాంతీయ భద్రత, పెట్టుబడులు, ఆహార ఉత్పత్తుల రవాణా కారిడార్లు, డిజిటల్ చెల్లింపుల సహకారం, ఇరుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం వంటి అంశాలపైనా చర్చలు జరిగే అవకాశం ఉంది. యూఏఈ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్‌ను సందర్శించిన కొన్ని నెలలకే మోదీ ఆ దేశానికి వెళ్తుండడం గమనార్హం. ఇంధన కొరత ఆందోళనల వేళ కేంద్రమంత్రులు అజిత్ ధోబాల్, జైశంకర్, హర్దీప్ సింగ్ పురీ వారం రోజుల క్రితం యూఏఈలో పర్యటించారు. చమురు ఎగుమతి దేశాల సమాఖ్య అయిన ఒపెక్, దాని విస్తృత గ్రూప్ ఒపెక్+ నుంచి వైదొలుగుతున్నట్లు తాజాగా యూఏఈ ప్రకటించిన విషయం తెలిసిందే.

# ‘కమలం’ గుర్తు కన్పించలేదన్న భాజపా.. స్పందించిన ఈసీ

కోల్‌కతా, ఏప్రిల్ 29: పశ్చిమబెంగాల్‌లో బుధవారం రెండోవిడత పోలింగ్ జరుగుతోంది. ఈ నేపథ్యంలో డైమండ్ హార్బర్‌లోని ఫల్తా నియోజకవర్గంలోని పలు పోలింగ్ బూత్‌లతో ‘కమలం గుర్తు’ కనిపించకుండా చేసి, ఓటేయకుండా అధికారులు అడ్డుకుంటున్నారని భాజపా ఆరోపించింది. ఓటింగ్ యంత్రంలో కమలం గుర్తు దగ్గర ఉన్న బటన్‌ను వినియోగించకుండా దానిని టేప్‌తో కప్పి ఉంచినట్లు భాజపా పశ్చిమబెంగాల్ కో ఇన్‌ఛార్జి అమిత్ మాలవీయ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పలు వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోకుండా చేయడానికి తృణమూల్ నేతలు స్థానిక అధికారుల సహాయంతో ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని అమిత్ మాలవీయ





ఆరోపించారు. ఈ ఘటనలు జరిగిన అన్ని బూత్‌లలో తక్షణమే రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. గతంలో డైమండ్ హార్బర్ స్థానం నుంచి మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ లోక్‌సభ ఎన్నికల్లో గెలవడానికి కూడా టీఎంసీ ఇదే వ్యూహాన్ని అవలంభించిందని అన్నారు. ఇతర పోలింగ్ బూత్‌లలోని పరిస్థితులను తమ పార్టీ పర్యవేక్షిస్తోందన్నారు.

**స్పందించిన ఎన్నికల సంఘం..**

పోలింగ్ బూత్‌లలో బటన్ల ట్యాంపరింగ్‌పై వచ్చిన నివేదికలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని పశ్చిమ బెంగాల్ ఎన్నికల కమిషనర్ వెల్లడించారు. అవి నిజమని తేలితే.. ప్రభావిత బూత్‌లలో తిరిగి పోలింగ్ నిర్వహిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలింగ్ బూత్‌లలో భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు వెల్లడించారు.

## ఆ ప్రచారం సత్యదూరం..

# 12వ తరగతి ఫలితాలపై CBSE క్లారిటీ

ఢిల్లీ : సీబీఎస్ఈ 12వ తరగతి సమాధాన పత్రాలను ఈ ఏడాది తొలిసారిగా డిజిటల్ మూల్యాంకనం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఇందులో సాంకేతిక లోపం తలెత్తడంతో మూల్యాంకన ప్రక్రియ ఆలస్యమయ్యే అవకాశం ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని బోర్డు ఖండించింది. తాము ప్రవేశపెట్టిన ఆన్ స్క్రీన్ మార్కింగ్ విధానం (OSM)లో మూల్యాంకన ప్రక్రియ సజావుగా జరుగుతోందని స్పష్టం చేసింది. ఈ అంశంపై సీబీఎస్ఈ పరీక్షల కంట్రోలర్ సన్యం భరద్వాజ్ పీటీఐతో మాట్లాడారు. మే మూడో వారం నాటికి ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. కొత్తగా ప్రవేశపెట్టిన విధానంలో సాంకేతిక లోపాలను ఎత్తిచూపుతూ వచ్చిన మీడియా కథనం వాస్తవదూరంగా ఉందన్నారు. ఎవాల్యుయేషన్ ప్రక్రియ గతంలో కన్నా అద్భుతంగా జరుగుతోందని తెలిపారు. ఈ విద్యాసంవత్సరం నుంచి బోర్డు కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. 12వ తరగతి సమాధాన పత్రాలను సంప్రదాయ పద్ధతిలో కాకుండా, తొలిసారిగా ‘ఆన్‌స్క్రీన్ మార్కింగ్’ (OSM) విధానంలో డిజిటల్‌గా మూల్యాంకనం చేస్తున్నారు. ఈ విధానం వల్ల ఫలితాల ప్రక్రియ వేగవంతం కావడమే కాకుండా పారదర్శకత పెరుగుతుందని బోర్డు వర్గాలు పేర్కొంటున్నాయి.

## కేసు విచారణ మధ్యలో

# అశ్లీల వీడియోల కలకలం..

ఢిల్లీ : ఆన్‌లైన్‌లో కేసు విచారణ జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా అశ్లీల వీడియోలు ప్లే అయిన షాకింగ్ ఘటన దిల్లీ హైకోర్టు లో చోటుచేసుకుంది. దిల్లీ హైకోర్టు చీఫ్ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఓ కేసును విచారిస్తుండగా.. మధ్యలో పలుమార్లు అశ్లీల వీడియోలు కనిపించాయి. దాంతో ఆందోళనకు గురైన అధికారులు వెంటనే విచారణను నిలిపివేశారు. తిరిగి విచారణ చేపట్టినప్పటికీ మరో రెండు సార్లు ఇదే విధంగా అశ్లీల వీడియోలు తెరపై కనిపించాయి. అనంతరం ‘మీరు హ్యాక్ అయ్యారు’ అనే మెసేజ్ కనిపించింది. దీంతో వెంటనే వర్చువల్ విచారణను పూర్తిగా నిలిపివేశారు. దిల్లీ హైకోర్టు వీడియో కాన్ఫరెన్సింగ్ ఇంటర్‌ఫేస్‌ను లక్ష్యంగా చేసుకుని సైబర్ దాడి జరిగి ఉండవచ్చని




పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తి వర్చువల్ విచారణలోకి లాగిన్ అయ్యి..ఆ వీడియోలను ప్లే చేసినట్లు తెలిపారు. శ్రీధర్ సర్నోబత్, షిత్‌జీత్ సింగ్ అనే పేర్లతో లాగిన్‌లో ఉన్న రెండు ఖాతాల నుంచి అశ్లీల కంటెంట్ ప్లే అయినట్లు గుర్తించామన్నారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

## మేం జోక్యం చేసుకునేంత

# శూన్యత లేదు: సుప్రీంకోర్టు



విద్వేష ప్రసంగాల సమస్యను పరిష్కరించేందుకు ప్రస్తుతం ఉన్న చట్టాలు సరిపోతాయని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. తాను జోక్యం చేసుకోవాల్సినంత శాఖాపరమైన శూన్యత ఏమీ లేదని పేర్కొంది. ఇలాంటి కేసుల్లో శిక్షను నిర్ణయించడం అనేది పూర్తిగా చట్టసభ పరిధిలోనే ఉంటుందని గుర్తుచేసింది. కోర్టులు చట్టాలను వివరించగలవు గానీ.. వాటిని రూపొందించలేవని వెల్లడించింది. అయితే మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా కొత్త చట్టాలు అవసరమా, లేదా..?అన్న అంశాలను పరిశీలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మాత్రమే అధికారాలున్నాయని తెలిపింది. విద్వేష ప్రసంగాల విషయంలో పిటిషనర్లు కోరినట్లు ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది.

## తమిళనాడులో మరోసారి డీఎంకే..

# విజయ్ పార్టీకి అనుకూలంగా ఒక సర్వే!

చెన్నై: తమిళనాడులో హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డీఎంకే (DMK) మరోసారి సత్తా చాటబోతోందని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ (Exit polls) సంస్థలు అంచనా వేశాయి. ముక్కోణపు పోరులో స్టాలిన్ నేతృత్వంలోని కూటమి విజయ దుందుభి మోగించనుందని అంచనా కట్టాయి. భాజపాతో జట్టుకట్టి బరిలో దిగిన అన్నాడీఎంకేకు మరోసారి నిరాశ తప్పదని సర్వేలు అభిప్రాయపడ్డాయి. సినిమాల నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్ పార్టీ టీవీకేకి రెండంకెల సీట్లు రావొచ్చని, అయితే, మూడో స్థానానికే పరిమితమని మెజారిటీ సర్వేలు అంచనా వేశాయి. 234 స్థానాలకు గానూ ఏప్రిల్ 23న తమిళనాడులో పోలింగ్ జరిగింది. అధికారం చేపట్టాలంటే 118 స్థానాలు (మ్యాజిక్ ఫిగర్) అవసరం. మెజారిటీ సర్వేలు డీఎంకే అధికారం రావొచ్చని అంచనా వేశాయి. అయితే




ఎన్డీటీవీ యాక్సిస్ మైఇండియా కలిసి నిర్వహించిన సర్వే మాత్రం విజయ్ నేతృత్వంలోని టీవీకేకు అందరి కంటే ఎక్కువ స్థానాలు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసింది. జేవీసీ అనే సర్వే సంస్థ అన్నాడీఎంకే కూటమికి అధికారం రావొచ్చని అంచనా వేసింది. మే 4న తుది ఫలితాలు వెల్లడి కానున్నాయి.

**సర్వే సంస్థల ఫలితాలు ఇలా..**

మ్యాట్రిజ్ డీఎంకే+: 122–132; అన్నాడీఎంకే+: 87–100; టీవీకే 10–12; ఇతరులు 06

పీపుల్స్ పల్స్ డీఎంకే+: 125–145; అన్నాడీఎంకే+: 65–80; టీవీకే 18–24; ఇతరులు 06

పీమార్క్ డీఎంకే+: 125–145; అన్నాడీఎంకే+: 65–85; టీవీకే 16–26; ఇతరులు 16

పీపుల్స్ ఇన్‌సైట్ డీఎంకే+: 120 140; అన్నాడీఎంకే+: 60-70; టీవీకే 30-40; ఇతరులు 04

ప్రజాపోల్: డీఎంకే+: 148–168; అన్నాడీఎంకే+: 61-81; టీవీకే 19

కామాక్య అనలిటిక్స్: డీఎంకే+: 7895; అన్నాడీఎంకే+: 68–84; టీవీకే 67-81

జేవీసీ: డీఎంకే+: 75–95; అన్నాడీఎంకే+: 128–147; టీవీకే 815

ఎన్డీటీవీయాక్సిస్ మై ఇండియా: టీవీకే 98–120; డీఎంకే+ 92–110; అన్నాడీఎంకే+ 22–32

**పుదుచ్చేరిలో ఇలా..**

కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అధికార ఆలిండియా ఎన్ఆర్ కాంగ్రెస్, భాజపా కూటమి మరోసారి అధికారంలోకి రావొచ్చని పలు సర్వేలు అభిప్రాయపడ్డాయి. 30 స్థానాల్లో ఎన్నికలు జరగ్గా.. మెజారిటీ సర్వేలు ఎన్ఆర్ కాంగ్రెస్ కూటమి వైపు మొగ్గుచూపాయి. కాంగ్రెస్, డీఎంకే కూటమి రెండో స్థానానికి పరిమితం కానున్నాయి.

ప్రజాపోల్: ఎన్ఆర్‌సీ+ 19–25, కాంగ్రెస్+ 6-10

కామాక్య అనలిటిక్స్: ఎన్ఆర్‌సీ + 17–24; కాంగ్రెస్+ 47; టీవీకే+ 12, ఇతరులు 01

యాక్సిస్ మైఇండియా: ఎన్ఆర్‌సీ+ 16–20, కాంగ్రెస్+ 68, టీవీకే+ 24, ఇతరులు 13

పీపుల్స్ పల్స్: ఎన్ఆర్‌సీ+ 16–19, కాంగ్రెస్+ 10–12, ఇతరులు 12

## పోలీసుల తప్పిదం వల్లే సోనమ్‌కు బెయిల్..

# హనీమూన్ హత్య కేసులో కీలక విషయాలు

మేఘాలయ: సంచలనం సృష్టించిన మేఘాలయ హనీమూన్ హత్యకేసు లో నిందితురాలు సోనమ్ రఘువంశీకి బెయిల్ లభించింది. అయితే, సోనమ్ అరెస్టు సమయంలో పోలీసులు చేసిన తప్పిదం వల్లే ఆమెకు బెయిల్ మంజూరైనట్లు తాజాగా బయటకొచ్చింది. దీనిపై బాధిత రఘువంశీ కుటుంబం మేఘాలయ హైకోర్టును ఆశ్రయించేందుకు సన్నద్ధమవుతుంది. అసలేం జరిగిందంటే.. భారతీయ న్యాయ సంహిత (BNS) ప్రకారం.. హత్యకు సంబంధించి నిందితులపై 103(1) సెక్షన్ విధించాలి. కానీ ఈ హనీమూన్ హత్య కేసుకు సంబంధించి సోనమ్ అరెస్టు మెమోలో సెక్షన్ 403(1) అని ప్రస్తావించారు. బీఎన్ఎస్‌లో ఇలాంటి సెక్షనే లేదు. సాంకేతిక తప్పిదం వల్ల ఇలా జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. అయితే, అరెస్టు మెమోలోనే కాకుండా.. కేసుకు సంబంధించిన అన్ని పత్రాల్లోనూ ఇదే సెక్షన్ ప్రస్తావించడాన్ని మేఘాలయ కోర్టు గుర్తించింది. సాంకేతిక తప్పిదమనే పోలీసుల వాదనలను తిరస్కరించింది. ఈ క్రమంలో సోనమ్ అరెస్టుకి సరైన కారణాలు లేవని పేర్కొంది. దీంతోపాటు సోనమ్‌ను అరెస్టు చేసి తొలిసారి గాజీపూర్‌లోని కోర్టులో హాజరుపరిచినప్పుడు.. న్యాయవాదిని కలిసేందుకు ఆమెకు అనుమతులు ఇచ్చినట్లు రికార్డుల్లో ఎక్కడా లేదని కోర్టు పేర్కొంది. దీని కారణంగా ఆమె మొదట్లోనే తన అరెస్టును సవాల్ చేయలేకపోయిందని గుర్తించింది. ఈ లోపాల వల్ల సోనమ్‌కు బెయిల్ మంజూరుచేస్తున్నట్లు న్యాయస్థానం తీర్పునిచ్చింది. అయితే, అనుమతులు లేకుండా సోనమ్ షిల్లాంగ్ జిల్లాను విడిచివెళ్లకూడదన్న షరతు విధించింది. సోనమ్‌కు బెయిల్ రావడంపై రాజా రఘువంశీ కుటుంబం ఆశ్చర్యపోయింది. దీనిపై మేఘాలయ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

**కేసు ఏంటంటే..**

మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్‌కు చెందిన రాజా రఘువంశీ కుటుంబం ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. గతేడాది మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగ్గా.. 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. ఆ తర్వాత వీరు కన్పించకుండాపోవడంతో కుటుంబసభ్యులు ఆందోళనకు గురై పోలీసులను ఆశ్రయించారు. ఈ క్రమంలోనే అదృశ్యమైన 11 రోజుల తర్వాత రాజా రఘువంశీ మృతదేహాన్ని సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలో లోతైన



లోయలో పోలీసులు గుర్తించారు. అతడి శరీరంపై కత్తి గాయాలు ఉండటంతో పోలీసులు హత్యగా అనుమానించారు. అనంతరం సోనమ్ కోసం గాలించగా.. ఉన్నట్టుండి జూన్ 7న ఆమె ఉత్తరప్రదేశ్‌లోని గాజీపూర్‌లో ప్రత్యక్షమైంది. ప్రియుడితో కలిసి ఆమే భర్తను హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దీంతో పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. ఆమెకు సహకరించిన ప్రియుడు రాజ్ కుశ్వాహాతో సహా మొత్తం ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. అయితే, వీరిలో ముగ్గురికి ఇప్పటికే బెయిల్ లభించింది.

## చమురు మంటలు.. లాభాల్లో ముగిసినా... గరిష్ఠాల నుంచి వెనక్కి తగ్గిన మార్కెట్లు

**అంతర్జాతీయంగా పెరిగిన ముడి చమురు ధరలతో ఇన్వెస్టర్లలో ఆందోళన**

**సెన్సెక్స్ 609 పాయింట్లు, నిఫ్టీ 181 పాయింట్లు వృద్ధి**

**మిశ్రమంగా స్పందించిన బ్రాడర్ మార్కెట్లు, రంగాల సూచీలు**

**కీలక షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో నష్టాలు పరిమితం**



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాలతో ముగిశాయి. అయితే, రోజంతా కొనసాగిన ఉత్సాహం చివరి గంటలో ఆవిరైంది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరగడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతింది. దీంతో ఇంట్రాడే గరిష్ఠాల నుంచి సూచీలు వెనక్కి తగ్గాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 609.45 పాయింట్ల లాభంతో 77,496.36 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 181.95 పాయింట్లు పెరిగి 24,177.65 వద్ద ముగిసింది. అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు నిలిచిపోవడం, మే 1 నుంచి ఒపెక్ కూటమి నుంచి వైదొలగుతున్నట్లు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రకటించడంతో సరఫరాపై ఆందోళనలు పెరిగాయి. దీంతో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 3 శాతానికి పైగా పెరిగి బ్యారెల్‌కు 114.60 డాలర్లకు చేరింది. ఈ పరిణామం మార్కెట్ల జోరుకు బ్రేకులు వేసింది.

టెక్నికల్‌గా చూస్తే, నిఫ్టీకి 24,200 వద్ద కీలక నిరోధకం ఉందని, ఒకవేళ సూచీ కిందకు వస్తే 24,000-24,100 స్థాయి మద్దతుగా నిలుస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

సూచీలు చివరి గంటలో వెనక్కి తగ్గినప్పటికీ ఐటీసీ, టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ వంటి హెవీవెయిట్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో మార్కెట్లు లాభాల్లో ముగియగలిగాయి. బ్రాడర్ మార్కెట్లు మిశ్రమంగా స్పందించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ స్వల్పంగా నష్టపోగా, స్మాల్‌క్యాప్ సూచీ 0.65 శాతం లాభపడింది.

రంగాల వారీగా చూస్తే ఎఫ్ఎంసీజీ, రియల్టీ షేర్లు రాణించగా, కన్‌స్ట్రక్షన్ డ్యూరబుల్, మీడియా రంగాల సూచీలు నష్టపోయాయి. పెరుగుతున్న చమురు ధరలు, అమెరికా ఫెడ్ పాలసీ నిర్ణయం వంటి అంశాలు సమీప భవిష్యత్తులో మార్కెట్లపై ప్రభావం చూపవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## అగ్రస్థానంలో రూ.1-2 కోట్ల విలువైన ఇళ్ల అమ్మకాలు

**హైదరాబాద్‌లో ప్రీమియం ప్రాజెక్టుల కోసం ఎకరానికి రూ.44 కోట్లతో భూమి కొనుగోలు చేసిన బ్రిగేడ్ గ్రూప్**

**మౌలిక వసతుల కల్పనకు రూ.40,000 కోట్లకు పైగా కేటాయించామని తెలిపిన ప్రభుత్వం**

**రూ.1 కోటి లోపు బడ్జెట్ కొనుగోలుదారులలో 84 శాతం మంది ఇబ్బంది పడుతున్నారని నివేదిక**

**నగరంలో పెరుగుతున్న ఇన్వెంటరీ.. ఇళ్లు అమ్ముడవడానికి రెండేళ్లు పడుతుందని అంచనా**



**హైదరాబాద్:** భాగ్యనగరంలో రియల్ ఎస్టేట్ మార్కెట్ కొత్త శిఖరాలను అధిరోహిస్తోంది. ముఖ్యంగా రూ.1 కోటి నుంచి రూ.2 కోట్లు, అంతకుమించి విలువైన ప్రీమియం, లగ్జరీ ఇళ్ల అమ్మకాలు భారీగా ఊపందుకున్నాయి. ఓవైపు ఈ జోరుతో డెవలపర్లు భారీ ప్రాజెక్టులు ప్రకటిస్తుండగా, మరోవైపు సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కల కల్లగానే మిగిలిపోతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. పెరుగుతున్న ఈ నిర్మాణాలను తట్టుకునేంత పటిష్ఠంగా నగర మౌలిక వసతులు ఉన్నాయా అనే చర్చ కూడా మొదలైంది.

### ప్రీమియం సెగ్మెంట్‌లో అమ్మకాల సునామీ

2026 మొదటి త్రైమాసికం (జనవరి-మార్చి) గణాంకాలు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ స్థిరమైన వృద్ధిని కనబరుస్తున్నాయని స్పష్టం చేస్తున్నాయి. ప్రముఖ మీడియా సంస్థ హిందుస్థాన్ టైమ్స్ నివేదికల ప్రకారం, దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లో అమ్మకాలు తగ్గుముఖం పట్టినప్పటికీ, హైదరాబాద్‌లో మాత్రం గతేడాదితో పోలిస్తే 1శాతం వృద్ధితో 9,541 నివాస యూనిట్లు అమ్ముడయ్యాయి. వీటిలో అత్యధికంగా రూ.1 కోటి నుంచి రూ.2 కోట్ల ధరల శ్రేణిలోని ఇళ్లే ఉన్నాయి. ఈ విభాగంలో ఏకంగా 4,061 యూనిట్లు అమ్ముడుపోగా, రూ.2 కోట్ల పైబడిన ఇళ్ల అమ్మకాల్లోనూ బలమైన వృద్ధి నమోదైంది. ఇదే సమయంలో సగటు ఆస్తి ధరలు గతేడాదితో పోలిస్తే 9 శాతం పెరిగి చదరపు అడుగుకు రూ.8,211కి చేరాయి.

ఈ ట్రెండ్‌కు అద్దం పట్టేలా, బెంగళూరుకు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ 'బ్రిగేడ్ గ్రూప్' ఇటీవల ఉస్మాన్‌నగర్‌లో ఎకరాకు రూ.44 కోట్ల రికార్డు ధర వెచ్చించి 5.72 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. ఈ స్థలంలో ఒక ప్రీమియం రెసిడెన్షియల్ ప్రాజెక్టును నిర్మించనున్నట్లు కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమర్ మైసూర్ తెలిపారు. మరోవైపు, 'ప్రెస్టీజ్ గ్రూప్' తెల్లాపూర్‌లోని తమ 'ప్రెస్టీజ్ గోల్డెన్ గ్రోవ్' ప్రాజెక్టులో కేవలం రెండు వారాల్లోనే 1,700 ఫ్లాట్లను విక్రయించి రూ.2,500 కోట్లకు పైగా ఆదాయం సాధించింది.

## తెలంగాణలో ఆస్తుల రిజిస్ట్రేషన్ భారం..

**మే మొదటి వారం నుంచి కొత్త విలువలు అమలు!**

**తెలంగాణలో పెరగనున్న ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువలు**

**మే మొదటి వారం నుంచి కొత్త రేట్లు అమల్లోకి వచ్చే అవకాశం**



**హైదరాబాద్:** తెలంగాణలో ఇల్లు లేదా భూమి కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది ముఖ్యమైన వార్త. రాష్ట్రంలో వ్యవసాయ భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య భవనాల రిజిస్ట్రేషన్ల కోసం నిర్ధారించిన ప్రభుత్వ మార్కెట్ విలువలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సవరించిన ఈ కొత్త విలువలు మే మొదటి వారం నుంచే అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో ఆస్తుల కొనుగోలుదారులపై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీల భారం గణనీయంగా పెరగనుంది.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని వనరుల సమీకరణపై ఏర్పాటైన కేబినెట్ ఉపసంఘం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. గత శుక్రవారం సచివాలయంలో జరిగిన సమావేశంలో ఈ కీలక నిర్ణయాన్ని ఆమోదించారు. మార్కెట్ విలువలను సవరించి, కొత్త రేట్లను అమలు చేయడానికి అవసరమైన మార్గదర్శకాలు, సాంకేతిక ఏర్పాట్లు చేయాలని రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖను కేబినెట్ ఉపసంఘం ఆదేశించింది.

రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవడం, ప్రభుత్వ మార్కెట్ విలువలకు, బహిరంగ మార్కెట్‌లో ఉన్న వాస్తవ ధరలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడం ఈ పెంపు వెనుక ప్రధాన ఉద్దేశమని అధికారులు చెబుతున్నారు.

# సలాం సన్‌రైజర్స్...

**ముంబైపై సంచలన ఛేజింగ్ విజయం**

**ముంబైపై 6 వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘన విజయం**

**244 పరుగుల భారీ లక్ష్యాన్ని 18.4 ఓవర్లలోనే ఛేదించిన ఎస్ఆర్‌హెచ్**

**విధ్వంసం సృష్టించిన ట్రావిస్ హెడ్ (76), అభిషేక్ శర్మ (45)**

**రాణించిన క్లాసెన్ (65లి), చివర్లో మెరిసిన సలీల్ అరోరా (30 )**

**ముంబై ఇండియన్స్ బ్యాటర్ రియాన్ రికెల్టన్ సెంచరీ (123) వృథా**



**ముంబై:** ఐపీఎల్‌లో మరోసారి పరుగుల సునామీ సృష్టించిన సన్‌రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్‌పై చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ముంబై నిర్దేశించిన 244 పరుగుల భారీ లక్ష్యాన్ని కేవలం 18.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ సృష్టించిన విధ్వంసానికి, హెన్రిచ్ క్లాసెన్, సలీల్ అరోరా మెరుపులు తోడవడంతో సన్‌రైజర్స్ 8 బంతులు మిగిలి ఉండగానే 6 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని అందుకుంది. ముంబై బ్యాటర్ రియాన్ రికెల్టన్ అద్భుత శతకం వృథా అయింది.



244 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్‌కు ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ తిరుగులేని ఆరంభాన్ని అందించారు. తొలి బంతి నుంచే ముంబై బౌలర్లపై ఎదురుదాడికి దిగిన ఈ జోడీ, పవర్‌ప్లేలోనే స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. వీరిద్దరూ కలిసి కేవలం 8.4 ఓవర్లలోనే 129 పరుగుల విధ్వంసకర భాగస్వామ్యం నెలకొల్పి గెలుపునకు బలమైన పునాది వేశారు. ట్రావిస్ హెడ్ కేవలం 30 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్సర్లతో 76 పరుగులు చేయగా, అభిషేక్ శర్మ 24 బంతుల్లో 3 సిక్సర్లు, 5 ఫోర్లతో 45 పరుగులు సాధించి అతనికి అండగా నిలిచాడు.

అయితే, 129 పరుగుల వద్ద అభిషేక్ శర్మ ఔటైన తర్వాత, సన్‌రైజర్స్ స్వల్ప వ్యవధిలో ఇషాన్ కిషన్ (0), ట్రావిస్ హెడ్ వికెట్లను కోల్పోయి కాస్త తడబడింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన హెన్రిచ్ క్లాసెన్ (30 బంతుల్లో 65 నాటౌట్), నితీశ్ కుమార్ రెడ్డి (17 బంతుల్లో 21)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. క్లాసెన్ తనదైన శైలిలో బౌండరీలు బాదుతూ స్కోరు వేగాన్ని తగ్గకుండా చూసుకున్నాడు.

నితీశ్ ఔటయ్యాక, కీలక సమయంలో క్రీజులోకి వచ్చిన యువ బ్యాటర్ సలీల్ అరోరా తన సత్తా చాటాడు. కేవలం 10 బంతుల్లో 1 ఫోర్, 3 భారీ సిక్సర్లతో 30 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ముఖ్యంగా అతను బాదిన సిక్సర్లు మ్యాచ్‌ను ఎస్ఆర్‌హెచ్ వైపు పూర్తిగా తిప్పేశాయి. హార్దిక్ పాండ్యా విసిరిన ఇన్నింగ్స్ 19వ ఓవర్లో సలీల్ అరోరా ఒక ఫోర్, రెండు సిక్సర్లు బాదడంతో సన్ రైజర్స్ విజయతీరాలకు చేరింది.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 243 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్ రియాన్ రికెల్టన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 55 బంతుల్లో 11 ఫోర్లు, 8 సిక్సర్లతో అజేయంగా 123 పరుగులు చేసి ముంబైకి భారీ స్కోరు అందించాడు. అతనికి తోడుగా విల్ జాక్స్ (22 బంతుల్లో 46), హార్దిక్ పాండ్యా (15 బంతుల్లో 31) రాణించారు. అయితే, బౌలర్లు పూర్తిగా విఫలమవడంతో ముంబైకి ఓటమి తప్పలేదు.



## అతడి బ్యాటింగ్ సిసలైన సినిమా చూస్తున్నట్టే ఉంటుంది

**రాజస్థాన్ యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీపై పుజారా ప్రశంసలు**

**సూర్యవంశీ బ్యాటింగ్ ఒక సినిమా చూసినట్టు ఉంటుందని వ్యాఖ్య**

**పవర్‌ప్లేలో అతడి నిర్భయమైన ఆటే జట్టుకు కీలకం అన్న పుజారా**

**స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్ బౌలింగ్‌ను కూడా కొనియాడిన వైనం**



**న్యూఢిల్లీ:** రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఆటతీరుపై భారత మాజీ ఆటగాడు ఛటేశ్వర్ పుజారా ప్రశంసల వర్షం కురిపించాడు. అతడి బ్యాటింగ్ చూస్తుంటే ఒక సినిమా చూసిన అనుభూతి కలుగుతుందని పుజారా అభివర్ణించాడు. పంజాబ్ కింగ్స్‌తో గతరాత్రి జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో రాజస్థాన్ 6 వికెట్ల తేడాతో గెలిచిన నేపథ్యంలో పుజారా ఈ వ్యాఖ్యలు చేశాడు.

ఈ మ్యాచ్‌లో 223 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో సూర్యవంశీ కేవలం 16 బంతుల్లో 43 పరుగులు చేసి రాజస్థాన్‌కు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. జియోస్టార్‌తో మాట్లాడుతూ పుజారా దీనిపై స్పందించాడు. "వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ చేయడం ఒక సినిమాటిక్ అనుభవం. అతడు ఏ బౌలర్‌కైనా భయం లేకుండా ఎదురెళ్లే తీరు అద్భుతం. బంతిని చూసి, దానిని బాదడమే అతడికి తెలుసు. పవర్‌ప్లేలో అతడి దూకుడైన ఆటతీరే జట్టుకు తిరుగులేని ఆధిక్యాన్ని ఇస్తోంది" అని పుజారా వివరించాడు.

ఇదే సమయంలో, మధ్య ఓవర్లలో రాణించిన స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్‌ను కూడా పుజారా మెచ్చుకున్నాడు. "పరుగులు ఇచ్చినా చాహల్ ధైర్యంగా బంతులు వేసి వికెట్లు తీయడానికి ప్రయత్నించాడు. అతడి వైవిధ్యమైన బౌలింగ్ అద్భుతం. స్పీడ్‌లో మార్పులు చేస్తూ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు," అని తెలిపారు. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ మరో నాలుగు బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించి పంజాబ్‌కు సీజన్‌లో తొలి ఓటమిని రుచి చూపించింది.

## భారత బౌలర్లంటే ద్వేషం..

**పాకిస్థాన్ క్రికెటర్ తీవ్ర వ్యాఖ్యలు!**

**భారత బౌలర్లంటే తనకు ద్వేషమని పాక్ క్రికెటర్ హసన్ నవాజ్ వ్యాఖ్య**

**టీమిండియాతో ఆడేటప్పుడు ప్రత్యేక ప్రేరణ కలుగుతుందని వెల్లడి**

**పాకిస్థాన్ సూపర్ లీగ్ సందర్భంగా ఓ ఛానెల్‌తో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు**

**ఈ వ్యాఖ్యలపై ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానుల నుంచి ఆగ్రహం**

**ఇస్లామాబాద్:** పాకిస్థాన్ క్రికెటర్ హసన్ నవాజ్ చేసిన వ్యాఖ్యలు క్రికెట్ ప్రపంచంలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) 2026 సందర్భంగా ఒక స్థానిక న్యూస్ ఛానెల్‌తో మాట్లాడుతూ, భారత బౌలర్ల పట్ల తనకున్న అభిప్రాయాన్ని వివాదాస్పద రీతిలో వ్యక్తం చేశాడు. అతని మాటలపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇంటర్వ్యూలో భాగంగా ఏ బౌలర్‌పై పరుగులు చేయడానికి ఇష్టపడతారని ప్రశ్నించగా, హసన్ నవాజ్ బదులిస్తూ.. "భారత్‌తో ఆడేటప్పుడు సహజంగానే అదనపు ప్రేరణ ఉంటుంది. వాళ్ల బౌలర్లపై దాడి చేయాలనే భావన కలుగుతుంది. నిజం చెప్పాలంటే వాళ్ల బౌలర్లందరినీ నేను ద్వేషిస్తాను. భవిష్యత్తులో అవకాశం వస్తే, కచ్చితంగా వాళ్ల బౌలింగ్‌పై దాడి చేయడానికి ప్రయత్నిస్తాం" అని సంచలన వ్యాఖ్యలు చేశాడు.



అయితే, కేవలం బౌలర్ పేరు చూసి కాకుండా, మ్యాచ్ పరిస్థితిని బట్టి తన ఆటతీరు ఉంటుందని హసన్ నవాజ్ వివరించాడు. "అవసరమైన రన్ రేట్ 10, 12 లేదా 15 పరుగుల చొప్పున ఉన్నప్పుడు, బౌలర్ ఎవరనేది చూడకుండా పరుగులు చేయడానికి ప్రయత్నిస్తాం. అంతా మ్యాచ్‌పై ఆధారపడి ఉంటుంది" అని అన్నాడు. భారత్, పాకిస్థాన్ మధ్య క్రికెట్ మైదానంలోనే కాకుండా వెలుపల కూడా తీవ్రమైన పోటీ ఉంటుంది. 2013 నుంచి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగనప్పటికీ, ఐసీసీ టోర్నమెంట్లలో మాత్రమే తలపడుతున్నాయి.

# సంక్షోభంలో శ్రీలంక క్రికెట్..

**అధ్యక్షుడితో సహా బోర్డు మొత్తం రాజీనామా**

**శ్రీలంక క్రికెట్ బోర్డు అధ్యక్ష పదవికి షమ్మీ సిల్వా రాజీనామా**

**ఆయనతో పాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కూడా వైదొలిగిన వైనం**

**జట్టు వైఫల్యాలు, అవకతవకల ఆరోపణలే రాజీనామాలకు కారణం**

**గతంలోనూ బోర్డుపై సస్పెన్షన్ వేటు వేసిన ఐసీసీ**




**శ్రీలంక:** శ్రీలంక క్రికెట్ (ఎస్ఎల్‌సీ) తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. బోర్డు అధ్యక్షుడు షమ్మీ సిల్వా తన పదవికి రాజీనామా చేశారు. ఆయనతో పాటు శ్రీలంక క్రికెట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కూడా తమ పదవుల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. తమ రాజీనామా లేఖలను శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే, క్రీడల శాఖ మంత్రి సునీల్ కుమార గమాగేలకు పంపినట్లు శ్రీలంక క్రికెట్ బోర్డు బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది.

జాతీయ జట్టు వరుస వైఫల్యాలు, బోర్డులో అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణల నేపథ్యంలో షమ్మీ సిల్వాపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఇటీవల భారత్‌తో కలిసి సంయుక్తంగా నిర్వహించిన టీ20 ప్రపంచకప్‌లో శ్రీలంక జట్టు కనీసం సూపర్-8 దశకు కూడా చేరుకోలేకపోయింది. ఈ పేలవ ప్రదర్శన రాజీనామాలకు తక్షణ కారణంగా తెలుస్తోంది. 65 ఏళ్ల షమ్మీ సిల్వా 2019 నుంచి శ్రీలంక క్రికెట్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. 2021, 2023, 2025 సంవత్సరాల్లో ఆయన ఏకగ్రీవంగా తిరిగి ఎన్నికయ్యారు. 2025లో జై షా తర్వాత ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడిగానూ సిల్వా బాధ్యతలు చేపట్టారు. షమ్మీ సిల్వా హయాంలో శ్రీలంక క్రికెట్ బోర్డు వివాదాల్లో చిక్కుకోవడం ఇది తొలిసారి కాదు. 2023 వన్డే ప్రపంచకప్‌లో జట్టు దారుణంగా విఫలం కావడంతో అప్పటి క్రీడల మంత్రి బోర్డును రద్దు చేశారు. ఇది అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నిబంధనలకు విరుద్ధం కావడంతో, శ్రీలంక క్రికెట్ బోర్డు సభ్యత్వాన్ని ఐసీసీ తాత్కాలికంగా రద్దు చేసింది. దీని ఫలితంగా శ్రీలంకలో జరగాల్సిన అండర్-19 ప్రపంచకప్‌ను దక్షిణాఫ్రికాకు తరలించారు. ఆ తర్వాత 2025లో సిల్వా తిరిగి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినా, తాజా పరిణామాలతో ఆయన ఏడేళ్ల పాలన ముగిసినట్లయింది.

శ్రీలంక 1973 క్రీడా చట్టం ప్రకారం క్రీడా సమాఖ్యలను రద్దు చేసే అధికారం మంత్రికి ఉన్నప్పటికీ, ఎన్నికైన సంస్థలలో ప్రభుత్వ జోక్యాన్ని ఐసీసీ అంగీకరించదు. ప్రస్తుత పరిణామాలపై ఐసీసీకి సమాచారం అందించినట్లు తెలుస్తోంది. అయితే, కొత్త ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు.

MOVIE TIME

# జపాన్‌లో సందడికి సిద్ధమైన 'ధురంధర్ 1'..




## మరోసారి బాక్సాఫీస్ దగ్గర మ్యాజిక్ చేసేందుకు రెడీ

**టాకీస్:** గత ఏడాది ఇండియన్ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేసిన 'ధురంధర్ 1' ఇప్పుడు మరో పెద్ద మార్కెట్‌పై కన్నేసింది. రణ్‌వీర్ సింగ్ హీరోగా, దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ స్పై యాక్షన్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు సాధించి ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. పార్ట్ 1గా రూ.1300 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి, సింగిల్ భాషలో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాలలో ఒకటిగా 'ధురంధర్ 1' నిలిచింది. యాక్షన్, ఎమోషన్, టెక్నికల్ వాల్యూస్ కలగలిపిన ఈ చిత్రం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ సినిమా జపాన్‌లో విడుదలకు సిద్ధమవుతోంది. జూలై 10న అక్కడ గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. భారతీయ సినిమాలకు జపాన్ మార్కెట్‌లో మంచి ఆదరణ ఉన్న విషయం తెలిసిందే. గతంలో కొన్ని సినిమాలు అక్కడ ఎక్కువ కాలం ప్రదర్శింపబడి మంచి వసూళ్లు సాధించాయి. ఈ నేపథ్యంలో 'ధురంధర్ 1' కూడా జపాన్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందా? అక్కడ కూడా అదే మ్యాజిక్ రిపీట్ చేస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా యాక్షన్ ఎలిమెంట్స్, విజువల్ గ్రాండియర్ జపాన్ ప్రేక్షకులకు కనెక్ట్ అయితే ఈ సినిమా లాంగ్ రన్ సాధించే అవకాశాలు ఉన్నాయి.



# మెక్సికో నుంచి బ్రెజిల్ వరకు 'వారణాసి' గ్లోబల్ హంగామా..

## పక్కా ప్రణాళికతో చిత్ర బృందం అడుగులు


**టాకీస్:** అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి తన సినిమాలతో పాన్ ఇండియా సహా... మరెన్నో సరికొత్త మార్కెట్లకి దారి వేశారు. ఆ దారి తెలుగు సినిమాలకు గత కొన్నేళ్లుగా రాచబాటగా మారింది. 'బాహుబలి' సినిమాల తర్వాత జపాన్ సహా ఎన్నో దేశాల్లో తెలుగు సినిమాలపై ఆసక్తి పెరిగింది. ఇప్పుడు అదే తరహాలో మరిన్న దేశాల్లో వారణాసిని తీసుకెళ్లేలా దర్శకుడు రాజమౌళి ప్లాన్ వేస్తున్నారు. మార్కెట్‌ను పెంచుకోవడం లక్ష్యంగా ప్రణాళికలు వేస్తున్నారు. వారణాసి' సినిమాతో మరిన్ని కొత్త మార్కెట్లనీ కొల్లగొట్టాలనే ప్రణాళికల్ని ఆ చిత్రబృందం సిద్ధం చేసింది. ముఖ్యంగా దక్షిణ అమెరికాతోపాటు, లాటిన్ అమెరికా దేశాల మార్కెట్‌పైన గురిపెట్టినట్టు తెలుస్తోంది. 'వారణాసి' కథ కూడా పలు దేశాల్లో ముడిపడినది కావడం, కథానాయకుడు ప్రపంచాన్ని చుట్టే సాహసికుడు కావడంతో... మరిన్ని కొత్త దేశాలకు, కొత్త మార్కెట్లకీ ఈ సినిమాని తీసుకెళ్లాలనే ప్రణాళికలతో 'వారణాసి' బృందం ఉంది. అందులో భాగంగానే ఇటీవల మెక్సికోలో జరిగిన కామిక్ కాన్‌లో సినిమాని ప్రచారం చేశారు. రాజమౌళి వీడియో సందేశంతోపాటు, 'వారణాసి' తెరవెనక సన్నివేశాల్ని అందులో ప్రదర్శించారు. తదుపరి బ్రెజిల్‌తోపాటు మరిన్ని దేశాల్లోనూ 'వారణాసి' సినిమాని ప్రచారం చేయనున్నట్టు తెలుస్తోంది. మహేశ్‌బాబు కథానాయకుడిగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్నారు. ఇటీవలే ఓ పాటని తెరకెక్కించారు. మే తొలి వారం నుంచి హైదరాబాద్‌లోనే కొత్త షెడ్యూల్ చిత్రీకరణ ప్రారంభం అవుతుంది.

# యశ్ టాక్సిక్ విడుదల మరోమారు వాయిదా

టాకీస్: కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా, మోస్ట్ టాలెంటెడ్ డైరెక్టర్ గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ చిత్రం టాక్సిక్ మరోసారి వాయిదా పడింది. విడుదల తేదీపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. మొదట ఈ చిత్రాన్ని మార్చి 19న విడుదల చేయాలని ప్లాన్ చేసిన మేకర్స్, తర్వాత జూన్ 4కి వాయిదా వేశారు. అయితే ఇప్పుడు ఆ తేదీకి కూడా సినిమా విడుదల కావడం లేదని యష్ స్వయంగా ప్రకటించారు. ఈ సందర్భంగా



ఆయన భావోద్వేగపూరితమైన ప్రకటన విడుదల చేశారు. సినిమా కాన్ ఈవెంట్‌లో 'టాక్సిక్'కు వచ్చిన అంతర్జాతీయ స్పందనతో తమ బాధ్యత మరింత పెరిగిందని యష్ తెలిపారు. భారతీయ సినిమాను గ్లోబల్ స్థాయిలో నిలబెట్టేలా ఈ చిత్రాన్ని విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. షూటింగ్ పూర్తయినప్పటికీ, ప్రస్తుతం గ్లోబల్ డిస్ట్రిబ్యూషన్, అంతర్జాతీయ భాగస్వామ్యాలపై పని జరుగుతోందని వెల్లడించారు. అందుకే త్వరలో కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఇక ఈ వాయిదా వెనుక మరికొన్ని కారణాలు కూడా ఉన్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. దాదాపు రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఓటీటీ హక్కులపై చర్చలు కొనసాగుతున్నాయి. ఒక ప్రముఖ సంస్థ రూ.110 కోట్లు ఆఫర్ చేయగా, నిర్మాతలు మాత్రం కనీసం రూ.250 కోట్లు ఆశిస్తున్నట్లు సమాచారం. ఈ డీల్ ఇంకా ఖరారు కాకపోవడం కూడా ఆలస్యానికి కారణమైందని తెలుస్తోంది. అలాగే కొన్ని ప్యాచ్ వర్క్ పనులు ఇంకా పూర్తికాకపోవడం, సెన్సార్ పక్రియ ప్రారంభం కాకపోవడం కూడా వాయిదాకు దారితీసిన అంశాలుగా చెబుతున్నారు. అంతేకాకుండా పశ్చిమాసియాలో ఉన్న అనిశ్చిత పరిస్థితులు గ్లోబల్ రిలీజ్‌పై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో మేకర్స్ జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని సమాచారం. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న కేవీఎన్ ప్రొడక్షన్స్ ప్రస్తుతం ఇతర ప్రాజెక్టుల పనుల్లో బిజీగా ఉండటంతో, పూర్తి స్థాయిలో ప్రమోషన్లపై దృష్టి సారించేందుకు సమయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.




# పాత్ర కోసం రిస్క్‌కు వెనకాడని రష్మిక

పాత్ర కోసం ఎంత రిస్క్ అయినా తీసుకునే కథానాయికల్లో రష్మిక ముందు వరుసలో ఉంటారు. తాజాగా ఆమె మరోసారి నటనపై తనకున్న నిబద్ధతను చాటుకున్నారు. తాను నటిస్తోన్న 'మైసా' కోసం మునుపెన్నడూ లేనివిధంగా కష్టపడుతున్నారు. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రంలో రష్మిక గోండు తెగకు చెందిన మహిళగా కనిపించనున్నారు. ఈ సినిమా కోసం ఆమె చేసిన సవాలుతో కూడిన స్టంట్స్ గురించి 'మైసా' డైరెక్టర్ రవీంద్ర పుల్లె తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. రష్మిక పోషిస్తున్న పాత్ర పేరు 'మైసా'. చాలా ప్రభావవంతమైన పాత్ర. ఆమె ప్రదర్శించే కోపం, ఆవేశం ఈ సినిమాకు హైలైట్. ఇటీవలే కేరళలోని అతిరపల్లి జలపాతం వద్ద ఒక క్లిష్టమైన యాక్షన్ సీన్ చిత్రీకరించాం. రష్మిక డూప్ లేకుండా 80 అడుగుల ఎత్తు నుంచి దూకారు. ఆ సమయంలో ఆమె చేతులకు, కాళ్లకు గాయాలయ్యాయి. అయినా విరామం తీసుకోకుండా షూటింగ్‌లో పాల్గొన్నారు. ఆమె నిబద్ధత చూసి చిత్రబృందమంతా ఆశ్చర్యపోయిందని తెలిపారు. ఈ చిత్రం కోసం అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ కెచా ఖంపక్డీ ఆధ్వర్యంలో రష్మిక శిక్షణ పొందినట్లు డైరెక్టర్ వెల్లడించారు. బ్యాంకాక్‌లో వారం రోజుల పాటు ప్రతిరోజూ 8 గంటల పాటు కఠినమైన యుద్ధ విద్యలను నేర్చుకున్నట్లు తెలిపారు. మార్షల్ ఆర్ట్స్, గిరిజన పోరాట పద్ధతులను కలిపి ఈ సినిమా కోసం ఓ కొత్తతరహా యాక్షన్ శైలిని డిజైన్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# నెట్‌ఫ్లిక్స్‌కు ఫిక్సయిన డెకాయిట్

టాకీస్: టాలీవుడ్ యువ కథానాయకుడు అడివి శేష్, అందాల నటి మృణాల్ ఠాకూర్ కలిసి నటించిన యాక్షన్ ప్రేమకథ డెకాయిట్ ఇప్పుడు డిజిటల్ వేదికపైకి రానుంది. థియేటర్లలో విడుదలైనప్పటి నుంచి ఈ చిత్రం మంచి వసూళ్లతో బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్లింది. విడుదలై మూడు వారాలు దాటినా కూడా



వారాంతాల్లో గట్టి కలెక్షన్స్ రావడం ఈ చిత్రం ఎంత పెద్ద విజయం సాధిస్తుందనేది తెలియజేస్తుంది. ఈ విజయానికి ప్రధాన కారణం హీరో అడివి శేష్ సహజ నటన, మృణాల్ ఠాకూర్ అభినయం. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో అందించిన నేపథ్య సంగీతం సినిమా భావోద్వేగాలను మరింత ఎలివేట్ చేసింది. కథలో యాక్షన్, ఎమోషన్, ప్రేమ వంటి అంశాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.. ఇప్పుడు ఇదే చిత్రం ఓటీటీలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రముఖ డిజిటల్ వేదిక నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్ర స్ట్రీమింగ్ హక్కులను భారీ మొత్తానికి సొంతం చేసుకున్నట్లు సమాచారం. తాజా అప్‌డేట్స్ ప్రకారం, మే 8 నుంచి దేశవ్యాప్తంగా పలు భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కానుంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, డిజిటల్ రిలీజ్ దాదాపు ఖరారైనట్టే తెలుస్తోంది.థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయిన ప్రేక్షకులకు, లేదా మరోసారి ఈ యాక్షన్ ప్రేమకథను ఆస్వాదించాలనుకునే వారికి ఇది మంచి అవకాశంగా భావిస్తున్నారు.

# పర్యావరణ సంక్షోభంపై కాజల్ అగర్వాల్ ప్రయోగం..

## 'ది ఇండియా స్టోరీ'తో బలమైన సందేశం



**టాకీస్:** ప్రపంచవ్యాప్తంగా ఎండల తీవ్రత పెరుగుతూ, గ్లోబల్ వార్మింగ్ ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్న ఈ సమయంలో, సినీ రంగం కూడా సామాజిక బాధ్యతను గుర్తుచేసే కథల వైపు అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో టాలీవుడ్ చందమామగా గుర్తింపు పొందిన కాజల్ అగర్వాల్ ఓ ఆసక్తికరమైన ప్రయోగంతో ముందుకు వస్తోంది. పర్యావరణ కాలుష్యం, వ్యవసాయ రంగంలో రసాయనాల దుర్వినియోగం, పురుగుమందుల అధిక వినియోగం వల్ల తలెత్తుతున్న ప్రమాదకర పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి 'ది ఇండియా స్టోరీ' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. కేవలం ఒక కుటుంబం సమస్యగా కాకుండా, దేశవ్యాప్తంగా ప్రజారోగ్యం మరియు భద్రతను ప్రభావితం చేసే పెద్ద సంక్షోభాన్ని ఈ కథలో ప్రతిబింబించనున్నారు.

ఈ చిత్రంలో పురుగుమందుల కుంభకోణాలు, వ్యవస్థలోని లోపాలు, నియంత్రణల లోటు వంటి కీలక అంశాలను ప్రస్తావిస్తూ, సమాజాన్ని ఆలోచింపజేసేలా కథను రూపొందించినట్లు నిర్మాత సాగర్ బి షిండే వెల్లడించారు. ఇది కేవలం పర్యావరణ సమస్య మాత్రమే కాదు, మానవాళికి ఎదురవుతున్న తీవ్రమైన సంక్షోభమని ఆయన పేర్కొన్నారు. ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్‌తో పాటు శ్రేయస్ తల్పాడే కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వీరి నటన ఈ సినిమాను మరింత బలంగా నిలబెడుతుందని చిత్ర వర్గాలు భావిస్తున్నాయి. దర్శకత్వ బాధ్యతలను చేతన్ డికె చేపట్టగా, కథను కూడా సాగర్ బి షిండే అందించారు. జీ స్టూడియోస్ సమర్పణలో రూపొందుతున్న ఈ చిత్రం జూలై 24న థియేటర్లలో విడుదల కానుంది.

# వేదికపై కన్నీళ్లు పెట్టుకున్న పాయల్ రాజ్‌పుత్..



టాకీస్: 'ఆర్ఎక్స్ 100' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ తాజాగా ఒక సినిమా వేడుకలో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తన వ్యక్తిగత జీవితంలోని విషాదాన్ని తలచుకుని వేదికపైనే కన్నీళ్లు పెట్టుకోవడం అక్కడున్న వారందరినీ కలిచివేసింది. హేమంత్ ఇప్పలపల్లి దర్శకత్వంలో రూపొందిన 'ఫస్ట్ టైమ్ 01-01-01' సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ చిత్రంలో పాయల్ చిన్ననాటి స్నేహితుడు సౌరభ్ ధింగ్రా హీరోగా నటిస్తున్నాడు. స్నేహితుడిని ప్రోత్సహించేందుకు ముఖ్య అతిథిగా హాజరైన పాయల్, సినిమా గురించి మాట్లాడుతూ విజువల్ ఎఫెక్ట్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ఈవెంట్ ముగింపు సమయంలో ఒక విలేకరి అడిగిన ప్రశ్న ఆమెను భావోద్వేగానికి గురిచేసింది.

# బన్సాలీ సినిమాలో రామ్‌చరణ్ బదులు.. ధనుష్





**టాకీస్:** ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ తన సినిమాల ద్వారా విజువల్ గ్రాండియర్‌కు కొత్త అర్థం తీసుకొచ్చిన వ్యక్తిగా పేరు పొందారు. ఆయన తెరకెక్కించే ప్రతి చిత్రం విజువల్ వండర్‌గా నిలుస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ నేపథ్యంలో భన్సాలీ ప్రొడక్షన్స్ నుంచి రాబోతున్న మరో భారీ ప్రాజెక్ట్ ఇప్పుడు సినీ పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. భారీ బ్జడెట్‌తో రూపొందనున్న ఈ మైథోలాజికల్ జంగిల్ డ్రామాను పి.ఎస్. మిత్రన్ దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమాతో మిత్రన్ హిందీ చిత్రసీమలోకి అడుగు పెడుతున్నారు. అడవి నేపథ్యంలో సాగే పౌరాణిక గాథను అత్యాధునిక సాంకేతికతతో, భన్సాలీ స్టైల్ గ్రాండియర్‌తో తెరకెక్కించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం మొదట మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పేరును పరిశీలించినట్లు సమాచారం. ఈ పాత్రకు ఆయన సరిపోతారని భావించినప్పటికీ, పలు కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ ఆయన చేతిలోకి రాలేదని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ అవకాశం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్‌ని వరించిందనే వార్తలు వినిపిస్తున్నాయి. ధనుష్ తన విభిన్నమైన పాత్రల ఎంపికతో ప్రేక్షకులను ఎప్పటికప్పుడు ఆకట్టుకుంటూ వస్తున్నాడు. ప్రత్యేకంగా కంటెంట్ ఆధారిత సినిమాల్లో తనదైన ముద్ర వేసిన ఆయనకు ఈ మైథోలాజికల్ పాత్ర మరో మైలురాయిగా నిలిచే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.